RNI NO : TEL TEL2023/46567

# అక్షర వేదం

తెలుగు దిన పత్రిక

ప్రతి అక్షరం ప్రజల పక్షం

www.aksharavedam.com

విలేకరులు కావలెను

తెలంగాణ ప్రాంతం అన్ని జిల్లాల నుండి స్టాఫ్ రిపోర్టర్లు, జిల్లా ఇంచార్జిలు, మండల రిపోర్టర్లు అర్జెంటుగా కావలెను అనుభవం ఉన్నా లేకున్నా తీసుకోబడును.

చీఫ్ ఎడిటర్: పందిల్ల రవీందర్ (9030653934)
ఎడిటర్ : పొన్నం ప్రసాద్ గౌడ్ (9666992524)

కరీంనగర్ సంపుటి : 03 సంచిక - 91 పేజీలు - 06 వెల - 02/- ఆదివారం 23 ఫిబ్రవరి 2025



☛సిఎం రేవంత్ రెడ్డికి ఫోన్ చేసి తెలుసుకున్న మోడీ



# టన్నెల్ ప్రమాద ఘటనపై ప్రధాని ఆరా

అక్షరవేదం/హైదరాబాద్,ఫిబ్రవరి 22 : ఎస్ఎల్‌బీసీ టన్నెల్ ప్రమాద ఘటనపై ప్రధాని మోడీ ఆరా తీశారు. ఈ మేరకు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఫోన్ చేశారు. ఘటనకు సంబంధించి పూర్తి వివరాలను రేవంత్‌రెడ్డి.. ప్రధానికి వివరించారు. సొరంగంలో ఎనిమిది మంది చిక్కుకున్నారని, వారిని కాపాడేందుకు సహాయక చర్యలు చేపట్టినట్టు తెలిపారు. మంత్రులు ఉత్తమ్ కుమార్‌రెడ్డి, జూపల్లి కృష్ణారావు సహాయక చర్యలను పర్యవేక్షిస్తున్నారని వెల్లడించారు. ఘటనా స్థలికి ఎన్డీఆర్ఎఫ్ బృందాలను పంపిస్తున్నట్టు ప్రధాని మోదీ.. సీఎంకు చెప్పారు. పూర్తి స్థాయిలో సహకరిస్తామని హామీ ఇచ్చారు. ఇప్పటికే 3 ఎన్డీఆర్ఎఫ్ బృందాలు టన్నెల్ వద్దకు చేరుకున్నాయి. విజయవాడ నుంచి రెండు, హైదరాబాద్ నుంచి ఒక బృందం ఘటనా స్థలికి చేరుకున్నాయి. సింగరేణి నిపుణుల బృందం కూడా అక్కడికి వెళ్లనుంది. నాగర్‌కర్నూల్ కలెక్టర్, ఎస్పీ ఘటనా స్థలిలోనే ఉండి సహాయక చర్యలను పర్యవేక్షిస్తున్నారు. నాగర్‌కర్నూల్ జిల్లాలోని దోమలపెంట సమీపంలో ఎస్ఎల్‌బీసీ టన్నెల్ వద్ద శనివారం ఉదయం ప్రమాదం చోటుచేసుకుంది. ఎడమవైపు సొరంగం 14వ కిలోమీటర్ వద్ద వివరాలు 2లో



☛నూటికినూరు శాతం ఖచ్చితమైన సర్వే ఇది ☛కాంగ్రెస్ శ్రేణులు దీనిని అవకాశంగా తసుకోవాలి ☛విపక్షాల విమర్శలను ధీటుగా తిప్పికొట్టాలి ☛కాంగ్రెస్ బిసి నేతల సమావేశంలో సిఎం రేవంత్ స్పష్టీకరణ

## దేశవ్యాప్తంగా కులగణన చేయడమే

# రాహుల్ లక్ష్యం

అక్షరవేదం/హైదరాబాద్,ఫిబ్రవరి 22 : బీసీ కులగణన సర్వే చేపట్టడం ద్వారా చారిత్రాత్మకమైన నిర్ణయాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. కులగణన విషయంలో భవిష్యత్‌లో తెలంగాణ రాష్ట్రం దేశానికే ఆదర్శంగా నిలుస్తుందన్నారు. రాహుల్ గాంధీ మనకు ఇచ్చిన అవకాశం ఇదని, దీనిని ప్రజల్లోకి తీసుకుని వెల్లి విపక్షాల విమర్శలను ధీటుగా తిప్పికొట్టాలన్నారు. కేవలం అంతా సిఎం రేవంత్ చూసుకుంటారని అనుకుంటే కుదరదని అన్నారు. ప్రతి ఒక్కరూ కులాల వారీగా మీటింగ్‌లు పెట్టి ప్రజలకు వివరించాలన్నారు. దాదాపు 25 వివరాలు 2లో

## కుంభమేళాకు కొనసాగుతున్న తాకిడి

☛60 కోట్ల మంది వచ్చారని వెల్లడించిన యోగి



అక్షరవేదం/లక్నో,ఫిబ్రవరి 22 : ప్రయాగ్‌రాజ్‌లో కొనసాగుతోన్న కుంభమేళాకు పెద్దఎత్తున భక్తులు పోటెత్తుతున్నారు. కుంభమేళా తుదిదశకు చేరుకోవడంతో రోజురోజుకు భక్తుల రాక పెరుగుతోంది. పవిత్ర త్రివేణి సంగమంలో పుణ్యస్నానాలు చేసేందకు భారీగా తరలి వస్తున్నారు. ఈ క్రమంలో అయోధ్య, వారణాసిలను సందర్శించుకునేందుకు వెళ్లడంతో అక్కడా భక్తజనసందోహంగా వివరాలు 2లో

# సొరంగ ప్రమాదానికి బాధ్యత రేవంత్‌దే

☛రక్షణ చర్యలు లేకుండా పనులు చేపట్టారు
☛బిఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కెటిఆర్
☛ముమ్మాటికీ ప్రభుత్వ వైఫల్యమన్న హరీష్ రావు



అక్షరవేదం/హైదరాబాద్,ఫిబ్రవరి 22 : ఎస్ఎల్‌బీసీ సొరంగం వద్ద జరిగిన ప్రమాదానికి పూర్తి బాధ్యత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిదేనని భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ అన్నారు. సుంకిశాలలో వివరాలు 2లో

## కులగణనతో బిసిల భవిష్యత్ అంధకారం

- కాంగ్రెస్ తీరుపై మండిపడ్డ కిషన్ రెడ్డి





## బిసి రిజర్వేషన్ల ప్రక్రియ మొదలైంది

☛మంత్రి పొన్నం ప్రభాకర్ కీలక ప్రకటన

అక్షరవేదం/హైదరాబాద్,ఫిబ్రవరి 22 :తెలంగాణలో బీసీ రిజర్వేషన్ల చట్టబద్ధతపై మంత్రి పొన్నం ప్రభాకర్ కీలక వ్యాఖ్యలు చేశారు. హైదరాబాద్‌లో మీడియాతో మాట్లాడిన ఆయన, బీసీలకు 42? రిజర్వేషన్ కల్పించే పక్రియ ఇప్పటికే ప్రారంభమైందని స్పష్టం చేశారు. ఈ రిజర్వేషన్లను చట్టబద్ధం చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. వచ్చే మార్చి మొదటి వారంలో అసెంబ్లీలో దీనికి వివరాలు 2లో

# శక్తికాంత దాస్‌కు ప్రమోషన్

☛ప్రధాని ప్రిన్సిపల్ సెక్రటరీ-2గా నియామకం



అక్షరవేదం/న్యూఢిల్లీ,ఫిబ్రవరి 22: రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మాజీ గవర్నర్ శక్తికాంత దాస్ ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ప్రిన్సిపల్ సెక్రటరీ-2గా నియమితులయ్యారు. ఆయన నియామకాన్ని అపాయింట్‌మెంట్స్ కమిటీ ఆఫ్ క్యాబినెట్ ఆమోదించింది. శక్తికాంత దాస్ భాధ్యతలు చేపట్టినప్పటి నుంచి ఆయన నియమాకం అమల్లోకి వస్తుంది. ప్రధానమంత్రి టర్మ్ వరకు కానీ తదుపరి ఉత్తర్వులు వెలువడేంత వరకూ ఆయన ఈ పదవిలో కొనసాగుతారని ప్రభుత్వ ప్రకటన పేర్కొంది. పీకే మిశ్రా 2019 సెప్టెబర్ 11 నుంచి ప్రధానమంత్రికి పర్సనల్ సెక్రటరీగా ఉన్నారు. ఆరేళ్ల పాటు ఆర్బీఐ గవర్నర్‌గా పనిచేసిన శక్తికాంత దాస్ గత ఏడాది డిసెంబర్‌లో పదవీ విరమణ చేశారు. దీంతో ఆర్బీఐ 26వ గవర్నర్‌గా సంజయ్ మల్హోత్రా బాధ్యతలు స్వీకరించారు. 67 ఏళ్ల శక్తికాంత దాస్ 2018లో ఊర్జిత్ పటేల్ అకస్మాత్తుగా రాజీనామా చేయడంలో ఆర్బీఐ గవర్నర్ గవర్నర్ బాధ్యతలు చేపట్టారు. 1980 తమిళనాడు ఐఏఎస్ బ్యాచ్‌కు చెందిన దాస్ ఢిల్లీలోని సెయింట్ స్టీఫెన్ కాలేజీలో మాస్టర్ డిగ్రీ చేశారు. బర్మింగ్‌హామ్ యూనివర్శిటీలో పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్‌లో పోస్ట్ గ్రాడ్యుయేషన్ చేశారు. 2016 నవంబర్‌లో పెద్దనోట్లను రద్దు చేసినప్పుడు ఆర్థిక వ్యవహారాల కార్యదర్శిగా శక్తికాంతదాస్ ఉన్నారు. 2017 జూలై 1 నుంచి పలు ప్రత్యక్ష పన్నులు వివరాలు 2లో



## కోనేరు కోనప్ప సిఎం రేవంత్ రెడ్డితో భేటీ

## నిజామాబాద్ పసుపు యార్డు సందర్శన



# నల్గొండలో బర్డ్‌ఫ్లూ..

☛7 వేల కోళ్లు పాతిపెట్టిన వైనం..



అక్షరవేదం/నల్లగొండ,ఫిబ్రవరి22:నల్గొండ జిల్లా కేతపల్లి మండలం చెరుకుపల్లి గ్రామంలోని ఓ పౌల్ట్రీ ఫారంలో భారీ సంఖ్యలో కోళ్లు చనిపోవడంతో బర్డ్ ఫ్లూ భయాందోళనకు గురిచేసింది. గ్రామంలోని రైతులు తాము నష్టపోయిన విషయాన్ని తెలియజేస్తూ, ప్రభుత్వ సహాయం కోరుతున్నారు. చెరుకుపల్లి గ్రామంలోని పౌల్ట్రీ ఫారంలో గత కొన్ని రోజులుగా కోళ్లు అనారోగ్యానికి గురవుతుండగా, ఈ సమస్య మరింత తీవ్రమై సుమారు 7,000 కోళ్లు ఆకస్మికంగా మరణించాయి. ఈ ఘటనతో గ్రామస్తుల మధ్య భయాందోళనలు వ్యక్తమయ్యాయి. బర్డ్ ఫ్లూ సోకినట్టుగా అనుమానం వ్యక్తమవుతున్న నేపథ్యంలో, రైతులు తక్షణమే స్పందించి, చనిపోయిన కోళ్లను జేసీబీ సహాయంతో పూడ్చిపెట్టారు. కోళ్ల అనారోగ్యానికి గురవుతున్న విషయాన్ని గమనించిన వెంటనే రైతులు హైదరాబాద్ నుంచి నిపుణులైన వెటర్నరీ డాక్టర్లను రప్పించారు. అయితే, పలు మార్లు వైద్యం అందించినప్పటికీ ఎటువంటి ఫలితం కనిపించలేదు. రైతులు తమ కోళ్లను రక్షించేందుకు అన్ని విధాలుగా ప్రయత్నించినప్పటికీ, అనారోగ్యం మరింత తీవ్రమై కోళ్ల మరణాన్ని తలపెట్టింది.

## టన్నెల్ ప్రమాద ఘటనపై ప్రధాని ఆరా

(మొదటి పేజీ తరువాయి)

మూడు మీటర్ల మేర పైకప్పు పడిపోయింది. ప్రాజెక్టును త్వరగా పూర్తి చేయాలనే లక్ష్యంతో ఇటీవల ప్రభుత్వం పనులను తిరిగి ప్రారంభించింది. ఇందులో భాగంగా నాలుగు రోజుల క్రితం పనులు ప్రారంభమ య్యాయి. ఈ ఉదయం మొదటి షిఫ్ట్‌లో సుమారు 50 మంది కార్మికులు సొరంగంలోకి వెళ్లారు. ఉదయం 8.30 గంటల సమ యంలో కార్మికులు పని చేస్తుండగా.. అకస్మాతుగా పైకప్పు కూలిం ది. దీంతో కార్మికులు భయాందోళనకు గురయ్యారు. వారిలో 42 మంది బయటకి రాగా. 8 మంది కార్మికులు లోపల చిక్కుకున్నారు.

## కుంభమేళాకు కొనసాగుతున్న తాకిడి

(మొదటి పేజీ తరువాయి)

మారింది. ఈ క్రమంలో జనవరి 13 నుంచి ఫిబ్రవరి 22 మధ్య 60 కోట్ల మంది పుణ్యస్నానాలు ఆచరించారని యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్ వెల్లడించారు. మహాకుంభ్ శక్తిని యావత్ ప్రపంచం కీర్తిస్తోందని ఆయన పేర్కొన్నారు. మన రాష్ట్ర సామర్థ్యం, అభివృద్ధిపై నమ్మకం లేనివారు కుంభమేళాపై బురద జల్లే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. మహాశివరాత్రి లోపు 60 కోట్ల మంది పుణ్యస్నానాలు ఆచరిస్తారని ముందు అనుకు న్నామని.. కానీ దానికి ముందే అంచనాలకు మించి ప్రజలు హాజరయ్యారని అన్నారు. ప్రతీ 12 ఏళ్లకు ఓసారి నిర్వహించే ఈ మహా కుంభమేళా జనవరి 13న మొదలుకాగా.. ఫిబ్రవరి 26 వరకు కొనసాగనుంది. మొత్తం 40 నుంచి 45 కోట్ల మంది రావచ్చని తొలుత అంచనా వేశారు. కానీ, ప్రపంచం నలుమూలల నుంచి నిత్యం సరాసరి కోటిన్నర మంది వరకు వస్తున్నారు. జనవరి 29న మౌని అమావాస్య రోజే దాదాపు 8 కోట్ల మంది ప్రయాగ్‌రాజ్‌కు వచ్చినట్లు యూపీ ప్రభుత్వం పేర్కొంది. మరో నాలుగు రోజుల్లో ముగియనుం డడంతో భక్తులు భారీగా తరలివస్తున్నారు. అలాగే యూపి ప్రభుత్వం ఎప్పటికప్పుడు భద్రతా చర్యలు తీసుకుంటోంది.

## శక్తికాంత దాస్‌కు ప్రమోషన్

(మొదటి పేజీ తరువాయి)

జీఎస్‌టీలో విలీనం చేయడంలో ఆయన కీలకంగా వ్యవహరించారు. 2021లో ఆర్బీఐ గవర్నర్‌గా ఆయన పదవికాలం ముగియాల్సి ఉండగా మరో మూడేళ్లు పదవీకాలాన్ని పొడిగించారు.

## బిసి రిజర్వేషన్ల ప్రక్రియ మొదలైంది

(మొదటి పేజీ తరువాయి)

సంబంధించిన బిల్లును ప్రవేశపెట్టి, చట్టాన్ని అమలు చేసే దిశగా చర్యలు తీసుకుంటామని వెల్లడించారు. రాష్ట్రంలోని అన్ని రాజకీయ పార్టీలను కలుపుకుని ఢిల్లీకి వెళ్లి బీసీ రిజర్వేషన్ బిల్లును ఆమోదించేందుకు కృషి చేస్తామని మంత్రి పేర్కొన్నారు. తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన సమగ్ర సర్వేలో 96.9? మంది పాల్గొన్నారని, కేవలం 3.1? మంది మాత్రమే అందులో పాల్గొనలేదని వివరించారు. ఈ క్రమంలో, రెండో విడత కులగణన సర్వేలో ప్రతి ఒక్కరూ పాల్గొని తమ హక్కులను వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు.

## పట్టాలు తప్పిన గూడ్సు

**అక్షరవేదం/భువనేశ్వర్ ,ఫిబ్రవరి22:** ఇటీవల చోటుచేసు కుంటున్న రైలు ప్రమాదాలు ప్రయాణికులను భయాందోళనకు గురిచేస్తున్నాయి. రైళ్లు పట్టాలు తప్పడం, ఒకదానికి ఒకటి ఢీకొట్టడం, ట్రైన్లలో మంటలు చెలరేగడం వంటి ఘటనలు చోటు చేసుకుంటున్నాయి. టెక్నికల్ సమస్యలతో, మానవ తప్పిదాల కారణంగా కూడా రైళ్లు ప్రమాదబారినపడుతున్నాయి. తాజాగా మరో రైలు ప్రమాదం చోటుచేసుకుంది. ఒడిశాలో ఓ గూడ్స్ రైలు పట్టాలు తప్పింది. ఈ ప్రమాదంలో మూడు బోగీలు దెబ్బతిన్నాయి. ఈ ఘటన శుక్రవారం రాత్రి 8.30 గంటల ప్రాంతంలో చోటు చేసుకుంది.

## మహిళా శిశు సంక్షేమ శాఖలో కొలువులు

**- మొత్తం 14,236 పోస్టుల భర్తీకి రంగం సిద్ధం**

**అక్షరవేదం/హైదరాబాద్,ఫిబ్రవరి22:** రాష్ట్రంలోని మహిళా శిశు సంక్షేమ శాఖలో కొలువుల జాతర మొదలైంది. అంగన్వాడీ టీచర్లు, హెల్పర్ల ఖాళీల భర్తీకి ప్రభుత్వం నుంచి గ్రీన్‌సిగ్నల్ వచ్చేసింది. ఖాళీల భర్తీకి సంబంధించిన ఫైల్ మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క సంతకం చేశారు. మొత్తం 6399 అంగన్వాడీ టీచర్లు, 7837 హెల్పర్ల పోస్టుల భర్తీకి రంగం సిద్ధమైంది. ఎన్నికల కోడ్ ముగియగానే నోటిఫికేషన్ జారీ అయ్యే అవకాశం ఉంది. అంగన్వాడీ టీచర్లు, హెల్పర్ల పోస్టుల భర్తీకి సంబంధించి ఆయా జిల్లాల కలెక్టర్లు నోటిఫికేషన్‌ను జారీ చేయనున్నారు. మొత్తం 14,236 పోస్టులను తెలంగాణ ప్రభుత్వం భర్తీ చేయనుంది. తెలంగాణలో ఈ స్థాయిలో అంగన్వాడీ టీచర్లు, హెల్పర్ల కొలువులను భర్తీ చేయడం ఇదే తొలిసారి. ఖాళీల భర్తీ ప్రకియతో అంగన్వాడీలు మరింత పటిష్టంగా పనిచేయనున్నారు.

DEPT. OF WOMEN DEVELOPMENT & CHILD WELFARE
GOVERNMENT OF TELANGANA

## దేశవ్యాప్తంగా కులగణన చేయడమే రాహుల్ లక్ష్యం

(మొదటి పేజీ తరువాయి)

రోజుల పాటు తెలంగాణలో పాదయాత్ర చేశారని.. ఎన్నో ఒడుదొడుకులు ఎదుర్కొని సోనియాగాంధీ తెలంగాణను ఇచ్చారన్నారు. రాహుల్ గాంధీ మాట ఇచ్చిన తర్వాతే తెలంగాణ ప్రజలు కాంగ్రెస్‌కు అధికారం ఇచ్చారని సీఎం అన్నారు. రాహుల్ గాంధీ ఆశయం మేరకే సమగ్రమైన కులగణన చేపట్టామన్నారు. ఈ మేరకు బీసీ కులగణన సర్వేపై అనుమానాల నివృత్తిపై ప్రజాభవన్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడారు. బిసి సంగాల నేతలతో ఆయన మాట్లాడారు. విపక్షాల తప్పుడు ప్రచారాలను నమ్మొద్దని అన్నారు. ప్రభుత్వ యంత్రాంగాన్ని భాగస్వామ్యం చేస్తూ పూర్తి పారదర్శకంగా సర్వే చేపట్టాం. అధికారిక కార్యచరణకు అధికార బృందాన్ని వేశాం. బిహార్, కర్ణాటక సహా వివిధ రాష్ట్రాల్లోఅధ్యయనం చేశాం. కులగణనలో మూడు రోజుల పాటు ఇళ్ల వివరాలు సేకరించాం. ఇందుకోసం ప్రభుత్వంలోని 15 శాఖలకు చెందిన అధికారులను నియమించాం. మొత్తం 8 పేజీలతో ఇంటి యజమాని ఇచ్చిన సమాచారాన్ని సేకరించాం. 36 వేల మంది డేటా ఆపరేటర్లను అదనంగా నియమించాం. ఎన్‌రోలర్‌గా సమాచారం సేకరించిన వారే డేటా ఎంట్రీ చేశారు. దాదాపు కోటి 12 లక్షలకుపైగా కుటుంబాలు కులగణన సర్వేలో పాల్గొన్నాయని వివరించారు. స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి కులగణన ప్రయత్నమే చేయలేదు. న్యాయపరంగా, చట్టపరంగా నిబంధనలకు లోబడి చేశాం. 96.9 శాతం జరిగింది... 3.1 శాతం సర్వే రాలేదు. ఇంత పారదర్శకంగా కులగణన చేపడుతున్నా కొంత మంది నాయకులు ఇంకా చేయించుకోలేదు. మాజీ సీఎం కేసీఆర్ చేసిన సమగ్ర కుటుంబ సర్వేలో 4 విభాగాలుగా జనాభా శాతాన్ని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన సర్వేలో 5 కేటగిరీలున్నాయి. ముస్లింలలో ఓబీసీలను నాడు కేసీఆర్ ప్రభుత్వం విడిగా చెప్పలేదన్నారు. గుజరాత్‌లో కూడా ఓబీసీ ముస్లింలు ఉన్నారని ప్రధాని చెప్పారు. బీసీల లెక్క తేలితే మాకేంటి.. అని ఆ వర్గం అడుగుతారని భాజపా, భారాస భయపడుతోంది. దేశవ్యాప్తంగా కులగణన చేయాల్సిన ఆవశ్యకత ఏర్పడుతుంది. రాహుల్ గాంధీ ప్రధాని అయితే.. అన్ని రాష్ట్రాల్లో కులగణన జరిగితీరుతుంది. కులగణనను కాపాడుకోకపోతే.. బీసీలే నష్టపోతారు. ఇంత పకడ్బందీగా సర్వే చేసిన రాష్ట్రం ఇకపై కూడా మరొకటి ఉండదని సీఎం అన్నారు. నివేదిక ఆధారంగా ఎలాంటి కార్యక్రమాలు చేపట్టాలో సూచనలు ఇవ్వాలని బీసీ సంఘాల నేతలను కోరారు. సామాజిక, ఆర్థిక, రాజకీయ కార్యాచరణపై సూచనలివ్వాలని కోరారు. బీసీ జనాభా ప్రకారం వారికి అవకాశాలు కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని సీఎం స్పష్టం చేశారు. కేసీఆర్ ,కేటీఆర్, హరీశ్ రావు జనాభా లెక్కల్లోనే లేరన్నారు సీఎం రేవంత్ రెడ్డి. ఇన్ని అవకాశాలు ఇచ్చిన.. వాళ్లు కులగణన సర్వేలో పాల్గొనలేదన్నారు. కులగణన సర్వే లెక్క తప్పైతే ఎట్ల తప్పో వచ్చి చూపించాలన్నారు. ప్రతిపక్షాలు మొండిగా..తొండిగా వాదిస్తున్నారని సిఎం రేవంత్ విమర్శించారు. కేసీఆర్ సమగ్ర కుటుంబ సర్వే తప్పుల తడక అని అందుకు సర్వే వివరాలు బయటపెట్టలేదన్నారు. కేసీఆర్ చెప్పిన లెక్కల ప్రకారం బీసీలు తగ్గారు..ఓసీలు పెరిగారని చెప్పారు. కాకి లెక్కలు చెప్పి జనాన్ని తప్పుదోవ పట్టిస్తున్నారని ధ్వజమెత్తారు రేవంత్. కులగణన సర్వే తెలంగాణ దేశంలోనే తెలంగాణ రోల్ మోడల్ నిలుస్తోందన్నారు . దేశమంతా కులగణన చేయాల్సి వస్తుందని బీజేపీ భయపడుతోందన్నారు. కులగణన నూటికి నూరు శాతం పక్కా అని సీఎం రేవంత్ అన్నారు.కులగణన చరిత్రలో నిలిచిపోతుందని అన్నారు. బీసీ సంఘాలతో భేటీ అయిన రేవంత్ రెడ్డి.. కులగణనలో తెలంగాణ దేశంలోనే రోల్ మోడల్ గా నిలువబోతుందన్నారు. ప్రతిపక్షాల మాటలు నమ్మొద్దన్నారు. సర్వే తప్పు అయితే..ఎట్ల తప్పో చూపించాలని బీజేపీ,బీఆర్ఎస్ కు సవాల్ విసిరారు. కుట్రలో భాగంగానే బీజేపీ,బీఆర్ఎస్ కులగణన సర్వేపై తప్పుడు ప్రచారం చేస్తున్నాయని మండిపడ్డారు. కులగణన లెక్కలు తప్పు కాదని ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. కులాల వారీగా సమావేశాలు నిర్వహించి కులగణన లెక్క పక్కా అని మార్చి 10 లోగా తీర్మానం చేయాలని సూచించారు. ఇకపోతే బీసీ నేతల సమావేశంలో సీఎం రేవంత్ రెడ్డి ఫైరయ్యారు. పార్టీ నేతలకు ముఖ్యమంత్రి క్లాస్ పీకారు. నేను చేసేది చేసినా.. ఇక మీ ఇష్టం అని నేతలకు సూచించారు. రాహుల్ గాంధీ మనకు ఇచ్చిన ఆస్తి సర్వే.. కర్ర పట్టుకుని కాపాడుకుంటారో లేదో మీ ఇష్టం అని అన్నారు. సర్వే చేసినా నన్ను తిడుతున్నారు.. సర్వేలో కూడా పాల్గొనని వాళ్ళను మంచోడు అంటున్నారని తెలిపారు. సర్వేలో పాల్గొనని వాళ్ళ ఇంటి ముందు డప్పు కొట్టండి.. బలహీన వర్గాల నేతలు కులాల వారిగా సమావేశాలు పెట్టండని సీఎం రేవంత్ రెడ్డి సూచించారు. బీసీల కోసం సర్వే చేసిన అని తనకు గర్వంగా ఉందని తెలిపారు. తాను తల ఎత్తుకుని తిరిగే పని చేశానన్నారు.. సర్వే బలహీన వర్గాల భావోద్వేగం.. మీరు కలిసి రండి అని అన్నారు. మిగిలిన విషయాల్లో విభేదించినా ఇబ్బంది లేదు.. కానీ కుల గణన విషయంలో మాత్రం తనకు సహకరించండని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. మార్చి 10 లోపు అన్ని సంఘాలతో మీటింగులు పెట్టి చెప్పండి.. ఈ లెక్కలు కాదు.. కూడదు అని అంటే జీవితంలో మళ్ళీ అవకాశం రాదని ముఖ్యమంత్రి తెలిపారు. ఈ నివేదికను అనాధ చేయకండి.. ఎవరి కులం వారు ఆ సంఘాల సమావేశం పెట్టండని సీఎం రేవంత్ రెడ్డి పార్టీ నేతలకు సూచించారు. కేసీఆర్ సర్వే ఎంత గొప్పగా ఉందో ఎస్సీ, ఎస్టీ ఉప కులాల లెక్క చూస్తే అర్థం అవుతుందని సీఎం రేవంత్ రెడ్డి ఆరోపించారు. సమగ్ర సర్వేలో ఎస్సీలలో 82 కులాలు అని చెప్పారు.. ఎస్సీ, ఎస్టీ ఉప కులాల సంఖ్య పెరిగింది. సమగ్ర సర్వే అర్థం పర్థం లేని లెక్కలు. సిగ్గుతో బయట పెట్టలేదు. బీఆర్ఎస్, బీజేపీ కోర్టుకు వెళ్లి బీసీ కుల గణన ఆపాలని చూస్తున్నాయి. అందుకే లెక్క సరిగ్గా.. ఆధారాలతో సహా చేశాం. కంప్యూటర్ లోనే కాదు.. సర్వే చేసిన పేపర్ బండిల్ కూడా సిద్ధంగా ఉన్నాయని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. సమావేశంలో పిసిసి చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్, విహెచ్, మంత్రులు భట్టి, పొన్నం తదితరులు పాల్గొన్నారు.

## కులగణనతో బిసిల భవిష్యత్ అంధకారం

**• కాంగ్రెస్ తీరుపై మండిపడ్డ కిషన్ రెడ్డి**



**అక్షరవేదం/నిజామాబాద్,ఫిబ్రవరి22:** రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు అరచేతిలో వైకుంఠం చూపిస్తుందని కేంద్ర మంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు కిషన్ రెడ్డి ఆరోపించారు . శనివారం నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని బీజేపీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన కులగణన వల్ల రానున్న కాలంలో బీసీల భవిష్యత్ అంధకారంగా మారే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. కులగణనపై తమతో చర్చకు వస్తామని కాంగ్రెస్ చెప్పడం హాస్యస్పదంగా ఉందని పేర్కొన్నారు. తాము చర్చలకు సిద్ధంగానే ఉన్నామని, దానికి ముందు వారు ఇచ్చిన వాగ్దానాలు నెరవేర్చిన అనంతరం తమతో చర్చలకు రావాలని కిషన్ రెడ్డి సవాల్ విసిరారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన ఆరు గ్యారంటీలు అమలు చేయకుండా కాలయాపన చేస్తుందని విమర్శించారు. అధికారంలోకి రాక ముందు వంద రోజుల్లో వాగ్దానాలు పూరి చేస్తామని మాటిచ్చిన కాంగ్రెస్, 400 రోజులు గడుస్తున్న వారిచ్చిన వాగ్దానాలు అమలుకు నోచుకోలేదని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ కంటున్న కలలు నీరుగారి పోతున్నాయని, దేశంలో జరుగుతున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి వచ్చింది గాడిద గుడ్డేనని విమర్శించారు. అందుకు ఢిల్లీ ఎన్నికలే నిదర్శనమని కేంద్రమంత్రి అన్నారు. రిజర్వేషన్ల పేరుతో కాంగ్రెస్ పార్టీ బీసీలకు తీవ్ర అన్యాయం చేస్తుందని, బీసీలు కాంగ్రెస్ పార్టీకి తగిన గుణపాఠం చెబుతారని వెల్లడించారు. ఈ సమావేశంలో జాతీయ పసుపు బోర్డు చైర్మన్ పల్లె గంగారెడ్డి, ఎంపీ అరవింద్, అర్బన్ ఎమ్మెల్యే ధనపాల్ సూర్యనారాయణ, బీజేపీ జిల్లా అధ్యక్షులు దినేష్ కులచారి, బీజేవైఎం రాష్ట్ర అధ్యక్షులు, బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

## కోనేరు కోనప్ప సిఎం రేవంత్ రెడ్డితో భేటీ



**అక్షరవేదం/హైదరాబాద్,ఫిబ్రవరి 22 :** సిర్పూర్ కాగజ్‌నగర్ మాజీ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప శనివారం సిఎం రేవంత్ రెడ్డిని కలిశారు. మాజీ మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి తో కలిసి కోనేరు కోనప్ప సిఎంతో ఆయన నివాసంలో భేటీ అయ్యారు. తాను ఎమ్మెల్యేగాగా ఉన్నప్పుడు మంజూరు చేసిన అభివృద్ధి పనులకు నిధులు కేటాయించాలని, నియోజకవర్గ పార్టీ బాధ్యతలను తనకు అప్పగించాలని సిఎంకు ఆయన విజ్ఞప్తి చేసినట్టుగా తెలిసింది. నియోజకవర్గంలో తన మాట నెగ్గడం లేదని, గతంలో మంజూరు చేసిన అభివృద్ధి పనులను పక్కన పెట్టేశారని కోనప్ప సిఎంకు ఫిర్యాదు చేసినట్లుగా సమాచారం. ఈ సందర్భంగా పార్టీ మార్పు విషయమై కోనప్ప స్పందిస్తూ తాను కాంగ్రెస్‌కు రాజీనామా చేసినట్లుగా బిఆర్ఎస్ లో చేరబోతున్నట్లుగా జరిగిన ప్రచారాన్ని ఆయన ఖండించారు. చివరివరకు కాంగ్రెస్‌లోనే కొనసాగుతానని కోనప్ప ప్రకటించారు. శుక్రవారం తాను కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేస్తున్నట్లుగా మీడియాకు లీక్ ఇచ్చిన కోనప్ప అనూహ్యంగా యూటర్న్ తీసుకుని మళ్లీ సిఎం రేవంత్ రెడ్డిని కలవడం రాజకీయవర్గాలను విస్మయ పరిచింది. సిఎం రేవంత్ రెడ్డిని కలిసిన అనంతరం కోనప్ప తన మనసు మార్చుకుని కాంగ్రెస్‌లో కొనసాగేందుకు నిర్ణయించుకున్నట్లుగా సమాచారం.

## ఫాల్కన్ ఇన్వాయిస్ కేసులో దర్యాప్తు

**అక్షరవేదం/హైదరాబాద్,ఫిబ్రవరి 22 :** ఫాల్కన్ ఇన్వాయిస్ డిస్కౌంట్ పేరుతో వేల మందిని మోసం చేసిన కేసులో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ దర్యాప్తును ముమ్మరం చేసింది. ఫాల్కన్ క్యాపిటల్ వెంచర్స్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థపై ఎన్‌ఫోర్స్‌మెంట్ కేస్ ఇన్ఫర్మేషన్ రిపోర్టు నమోదు చేయడంతో విచారణ మరింత వేగవంతమైంది. హైదరాబాద్ హైటెక్ సిటీ హుడా ఎన్‌క్లేవ్ కేంద్రంగా కార్యకలాపాలు నిర్వహించిన ఈ సంస్థ, ఇన్వాయిస్ డిస్కౌంట్ పేరుతో అధిక లాభాలను వాగ్దానం చేసి, రూ.1,700 కోట్ల మేర నిధులను సమీకరించింది. సైబరాబాద్ ఎకనామిక్ అఫెన్సెస్ వింగ్ నివేదిక ప్రకారం, ఈ సంస్థ నిర్వాహకులు దుబాయ్, మలేషియా సహా 14 షెల్ కంపెనీలకు రూ.850 కోట్లను మళ్లించినట్లు నిర్ధారణ అయ్యింది.

## సొరంగ ప్రమాదానికి బాధ్యత రేవంత్‌దే

(మొదటి పేజీ తరువాయి)

రీటైనింగ్ వాల్ కుప్పకూలిన ఘటన మరువకముందే రాష్ట్రంలో మరో దుర్ఘటన జరగడం కాంగ్రెస్ సర్కారు వైఫల్యానికి నిదర్శనమని మండిపడ్డారు. గుత్తేదార్లతో కుమ్మక్కై, కమిషన్ల వేటలో పర్యవేక్షణ గాలికి వదిలేయడం, నాణ్యతా ప్రమాణాల విషయంలో పూర్తిగా రాజీపడటం వల్లే ఇలాంటి ఘటనలు జరుగు తున్నాయని ఆరోపించారు. చిక్కుకుపోయిన కార్మికులను క్షేమంగా బయటకు తీసుకువచ్చేందుకు యుద్ధప్రాతిపదికన సహాయక చర్యలు చేపట్టాలన్నారు. ప్రమాదంలో గాయపడిన క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలన్నారు. భవిష్యత్తులో ఇలాంటి దుర్ఘటనలు జరగకుండా రాష్ట్ర ప్రభుత్వం నిబంధనల మేరకు పనులు జరిగేలా చూడాలని డిమాండ్ చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టులో భాగంగా ఒక బ్యారేజీలో కేవలం పిల్లర్ కుంగితే నానా హంగామా చేసిన కాంగ్రెస్ నేతలు.. వారి హయాంలో జరుగుతున్న వరుస వైఫల్యాలపై ఏమంటారని ప్రశ్నించారు. సుంకిశాల ప్రమాదంలో గుత్తేదారును కాపాడేందుకు వాస్తవాలు దాచి పెట్టిన ప్రభుత్వం.. కనీసం ఎస్ఎల్‌బీసీ ఘటనలో పారదర్శకంగా దర్యాప్తు జరిపి ప్రమాదానికి గల కారణాలను బయటపెట్టాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. కోట్లాది రూపాయల ప్రజాధనంతో చేపడుతున్న ఎస్ఎల్‌బీసీ సొరంగం కూలిపోవడం కాంగ్రెస్ సర్కార్ అసమర్థతకు, చేతగాని తనానికి నిదర్శనం అని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు ధ్వజమెత్తారు. చేయక చేయక ఒక ప్రాజెక్టు పనులు మొదలుపెట్టి ఆరంభంలోనే అంతం చేసిన ఘనత కాంగ్రెస్ పాలకులదే అని విమర్శించారు. మొన్న సుంకిశాలలో రీటైనింగ్ వాల్ కూలిన ఘటన, నేడు ఎస్ఎల్‌బీసీ సొరంగం కుప్ప కూలడం కాంగ్రెస్ కమిషన్ సర్కారు వైఫల్యానికి నిదర్శనం అని హరీశ్‌రావు విమర్శించారు. ఈ ఘటనకు పూర్తి బాధ్యత ప్రభుత్వానిదే. గత నాలుగు రోజులుగా కొద్దికొద్దిగా మట్టి కూలుతున్నదనీ గుర్తించినప్పటికి ఎలాంటి ముందస్తు జాగ్రత్తలు తీసుకోకపోవడం రేవంత్ సర్కార్ నిర్లక్ష్యమేనని హరీశ్‌రావు పేర్కొన్నారు. ఈ ప్రమాదంలో ఏడుగురు కార్మికులు తీవ్రంగా గాయపడగా, మరికొంత మంది కార్మికులు లోపల ఉన్నట్లు తెలుస్తుంది. వారిని క్షేమంగా బయటకు తీసుకువచ్చేందుకు యుద్ధప్రాతిపదికన సహాయక చర్యలు చేపట్టాలి. ఈ ప్రమాదంలో గాయపడిన క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించి వారి ప్రాణాలు కాపాడాలి. డీ వాటరింగ్ చేసి, వెంటనే విద్యుత్ పునరుద్ధరించి, శిథిలాలను తొలగించి కార్మికులను వెంటనే బయటకు తీసుకురావాలి. నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ వెంటనే ఈ ఘటనపై దర్యాప్తు చేయాలని డిమాండ్ చేస్తున్నాం అని హరీశ్‌రావు పేర్కొన్నారు.

## నిజామాబాద్ పసుపు యార్డు సందర్శన

**• రైతులు దారుణంగా మోసపోతున్నారు: కవిత**

**అక్షరవేదం/నిజామాబాద్,ఫిబ్రవరి22:** నిజామాబాద్ పసుపు యార్డు ఎమ్మెల్సీ కవిత సందర్శించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ కవిత మాట్లాడుతూ.. నిజామాబాద్ పసుపు యార్డులో.. రైతులు దారుణంగా మోసపోతున్నారని, వారం రోజులుగా ధరలు పడిపోయాయన్నారు. కేంద్రం 15 వేలు మద్దతు ధర ఇస్తామని గొప్పలు చెప్పి రైతులను మోసం చేశారని, పసుపు బోర్డు కు చట్ట బద్దత లేదన్నారు ఎమ్మెల్సీ కవిత. పార్లమెంట్ లో బిల్లు పెట్టి .. బిల్లు పాస్ చేస్తే రైతులకు మేలు జరుగుతుందని, పసుపు మార్కెట్ లో రైతులను బ్లాక్ మెయిల్ చేసే పరిస్థితి అని ఆమె మండిపడ్డారు. ప్రభుత్వం పట్టించుకోక పోవడం వల్లే ఈ పరిస్థితి అని, పసుపు కు 12 వేలు ఇస్తామని గతంలో సీఎం రేవంత్ చెప్పారన్నారు. పసుపు రైతులకు బోనస్ ఇవ్వాలని, కేంద్రం పై పసుపు 15 వేలు ధర ఇవ్వాలని పోరాటం ఉంటుందన్నారు. పసుపు బోర్డుకు చట్ట బద్ధత కల్పించాలని బీఆర్ఎస్ తరపున పోరాటం చేస్తామన్నారు ఎమ్మెల్సీ కవిత.





# ఘనంగా ప్రారంభమైన మణిద్వీప పూజ స్టోర్

**అక్షరవేదం/మేడ్చల్ మల్కాజ్గిరి, మేడిపల్లి,ఫిబ్రవరి 22:** ఉప్పల్ డిపో ఎదురుగా మణిద్వీప పూజ స్టోర్ శనివారం ఘనంగా ప్రారంభమైంది. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత, ప్రముఖ సంఘ సేవకుడు అన్నం బ్రహ్మారెడ్డి,వికాస్ లు కలిసి ఈ పూజ స్టోర్ ను ఏర్పాటు చేసి ఘనంగా ప్రారంభించారు.అన్ని రకాల పూజలకు సంబంధించిన సామాగ్రి మొత్తం ఈ పూజ స్టోర్లో లభిస్తుందని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో బ్రహ్మారెడ్డి బంధుమిత్రులు, కుటుంబ సభ్యులు ,స్నేహితులు, శ్రేయోభిలాషులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.హైదరాబాద్ నగరంలో ఉన్న పూజ స్టోర్ లో ఇది కూడా ఒక పెద్ద పూజ స్టోర్ అని వారు చెప్పారు.ఈ సదవకాశాన్ని ఉప్పల్ డిపో, ఉప్పల్ ,బోడుప్పల్ తదితర ప్రాంతాల వాసులు ఉపయోగించుకోవాలని ఈ సందర్భంగా నిర్వాహకులు అన్నారు.ప్రముఖ సంఘ సేవకుడు గడ్డమీద సాయి కిరణ్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రిని కలిసిన జోగులాంబ గద్వాల జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నీలి శ్రీనివాసులు





**అక్షర వేదం/గద్వాల:** జిల్లా గ్రంథాలయ సంస్థ జోగులాంబ గద్వాల జిల్లా యొక్క భవన నిర్మాణాలు మరియు నూతన మండల లో గ్రంథాలయాల ఏర్పాటు గురించి గ్రంథాలయంలో కొత్త పోస్ట్ ల గురించి,ఏఐసీసీ కార్యదర్శి సంపత్ కుమార్ ఆదేశాల మేరకు ముఖ్యమంత్రి కి మరియు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క గారికి వివరించడం జరిగింది

# విగ్రహ ప్రతిష్ట మహోత్సవం

- పాల్గొన్న నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం
- బీసీ ఉద్యమ నేత వట్టె జానయ్య యాదవ్

**అక్షరవేదం/నల్గొండ, నకిరేకల్,ఫిబ్రవరి 22:** నకిరేకల్ నియోజకవర్గ పరిధిలోని మంగళపల్లి గ్రామం శ్రీశ్రీశ్రీ లింగమంతుల స్వామి గంగా భవాని, పెద్దమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట మహోత్సవంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో EX ఎంపీపీ గంగాధర్ రావు,కేశబోయిన మల్లయ్య యాదవ్, వల్లాల సైదులు యాదవ్,గొడ్డేటి సైదులు,కుర్ర రామలింగయ్య యాదవ్, మరియు యాదవ పెద్దలు,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



# టీసీసీ అధ్యక్షులు డాక్టర్ రాజ్ నారాయణ్ ముదిరాజ్‌కు యునెస్కో ఘన సన్మానం



**హైదరాబాద్, ఫిబ్రవరి 22 (అక్షర వేదం) :** 40 సం.లుగా సమాజ సేవలో చేస్తున్న సేవలో ఉన్న డాక్టర్ రాజ్ నారాయణ ముదిరాజ్ ను నేటి యువత విద్యార్థులు ఆదర్శంగా తీసుకొని సమాజాన్ని అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్లాలని అంతర్జా అంతర్జాతీయ సంస్థ యునెస్కో క్లబ్స్ ఇన్ సౌత్ ఇండియా రీజినల్ కో-ఆర్డినేటర్ రామనాథం పరమేశ్వరరావు అన్నారు. ఈ మేరకు శనివారం పరమేశ్వర ఆధ్వర్యంలో డా.రాజ్ నారాయణ ముదిరాజ్ ఇటీవల యూనివర్సిటీ ఆఫ్ నాట్ ఎక్సెస్ అమెరికా నుండి అవార్డు పొందిన సందర్భంగా ఆయనను అభినందించారు. గత నాలుగు శతాబ్దాలుగా పర్యావరణ పరిరక్షణ, శాంతి, మతసామరస్యం, పొగాకు వ్యతిరేకం, ధూమపానం, మాదక ద్రవ్యాలపై జాగృతి వివరాలు, గుండె, క్షయ, కిడ్నీ, క్యాన్సర్ వంటి వ్యాధులపై అవగాహన ఉచిత శిబిరాలతో పాటు విద్యార్థి యువజన సంక్షేమ అభివృద్ధి కొరకు నిరంతరం కృషి చేస్తున్నందుకు సన్మానించామని అన్నారు. డాక్టర్ రాజ్ నారాయణ ముదిరాజ్ ప్రస్తుతం తెలంగాణ మేధావుల ఫోరం రాష్ట్ర అధ్యక్షులుగా, తెలంగాణ సిటిజన్ కౌన్సిల్ రాష్ట్ర చైర్మన్ సేవలందిస్తూ, కేంద్ర మంత్రులు, రాష్ట్ర ముఖ్యమంత్రులు, హైకోర్టు న్యాయమూర్తులచే ఎన్నో అవార్డులు అందుకున్నారు.

# యుసిడి కార్యాలయాన్ని పున ప్రారంభించాలి

- తెలంగాణ వికలాంగుల హక్కుల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షుడు గుత్తికొండ కిరణ్



**అక్షరవేదం/హైదరాబాద్, ఫిబ్రవరి 22:** జి హెచ్ ఎం సి ప్రధాన కార్యాలయం హైదరాబాద్ లో వికలాంగుల కొరకు యు సి డి, వికాసం కార్యాలయం పనిచేస్తుంది. కాని ఈ మధ్య కాలంలో ఎలాంటి ఉపయోగం లేకుండా పోయింది దాన్ని పునర్ ప్రారంభించాలని అలాగే ప్రదాన గేట్ వద్ద రెండు వీల్ చైర్స్ అందుబాటులో ఉంచాలని యు సి డి సూపర్ డెంట్ స్మృతి కి వినతి పత్రం అందజేయడం జరిగింది. సానుకూలంగా స్పందించి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో, కిరణ్ గుత్తికొండ, మెరుగు శివక్రిష్ణ మరియు బండ జగన్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను బాలికలు సద్వినియోగం చేసుకోవాలి



**అక్షర వేదం/మంథని:** మంథని మైనారిటీ బాలికల గురుకులాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన అదనపు కలెక్టర్ ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను బాలికలు సద్వినియోగం చేసుకోవాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ అన్నారు. శనివారం స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ బాలికల మంథని మండలం కూచి రాజు పల్లి గ్రామంలోని మైనారిటీ గురుకులాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు.బాలికల గురుకులంలో డార్మెంటరీ, క్లాస్ రూమ్, పారిశుధ్య నిర్వహణ, భోజన హాల్,వంట గది, వంట సామాగ్రి భద్ర పర్చే ప్రదేశాలను అదనపు కలెక్టర్ తనిఖీ చేశారు.పిల్లలతో మాట్లాడి హాస్టల్లో అందిస్తున్న భోజనం నాణ్యత,పారిశుధ్య నిర్వహణ ,విద్య బోధన వంటి వివరాలను ఆరా తీశారు.ఈ సందర్భంగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ మాట్లాడుతూ మైనారిటీ బాలికల గురుకులంలో ఉన్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు. బాలికలకు ప్రభుత్వం నిర్దేశించిన కామన్ మెన్యూ ను తప్పనిసరిగా అమలు చేయాలని అధికారులను ఆదేశించారు.రాబోయే 10వ తరగతి, పరీక్షల దృష్ట్యా స్టడీ అవర్స్ నిర్వహించాలని అన్నారు.అనంతరం అదనపు కలెక్టర్ పిల్లలతో కలిసి భోజనం చేశారు.ఈ కార్యక్రమంలో మండల ఇన్చార్జ్ అధికారి బిసి అభివృద్ధి అధికారి రంగారెడ్డి , భాగ్య లక్ష్మి, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# గంజాయిని చాకచక్యంగా పట్టుకొన్న పోలీసులు



**అక్షర వేదం/రామగుండం:** హైదరాబాద్ లోని శామీర్ పేటకు చెందిన ఓ వ్యక్తి వైజాగ్ నుండి రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో గంజాయి విక్రయించేందుకు వస్తున్నాడానే రామగుండం పోలీస్ కమీషనర్ ఎం. శ్రీనివాస్ ఐపిఎస్., గోదావరిఖని ఏసీపీ రమేశ్ కు అందిన విశ్వసనీయ సమాచారం మేరకు వారి ఆదేశాల మేరకు రామగుండం ఎస్ఐ సంధ్య రాణి సిబ్బంది తో కలిసి రైల్వే స్టేషన్ ప్రాంతంలో పెట్రోలింగ్ చేసే క్రమంలో రామగుండం రైల్వేస్టేషన్ లో పోలీసులను చూసి అనుమానస్పదంగా ఒక వ్యక్తి లగేజీ బ్యాగులతో నడుచుకుంటూ వేగంగా వెళుతుండడంతో అనుమానం వచ్చి బ్యాగులను సోదా చేయడంతో అందులో అక్రమంగా గంజాయి తరలిస్తున్నట్లు గుర్తించడం జరిగింది. దీంతో అతడిని అదుపులోకి తీసుకొని పోలీస్ స్టేషన్ కు తరలించి విచారించగా తను శామీర్ పేట మండల పరిధిలోని అతిరాజ్ పల్లి గ్రామానికి చెందిన తీగుళ్ల రామకృష్ణ రెండు లగేజీ బ్యాగులలో గంజాయి తో ఎవరికీ అనుమానం రాకుండా వైజాగ్ నుండి ఏపీ ఎక్స్ ప్రెస్ రైలులో దిగాడని తెలపడం జరిగింది. రెండు బ్యాగులలో 15.904 కేజీల గంజాయి, దాని విలువ రూ. 7,95,200/-గా గుర్తించడం జరిగింది. ఎస్ ఐ రామగుండం సీఐ ప్రవీణ్ కుమార్ సమాచారం అందించి గంజాయిని సీజ్ చేసి తీగుళ్ల రామకృష్ణపై కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించడం జరిగింది. కాగా గంజాయి రవాణా, విక్రయాలతో పాటు ఎంతమంది సరఫరా చేస్తున్నారనే విషయాలపై లోతుగా దర్యాప్తు చేస్తున్నామన్నారు. ఈ టాస్క్ లో పోలీసు సిబ్బంది సంపత్, నరేష్, బాణయ్యలను సీపీ, ఏసీపీ,సీఐ,లు అభినందించారని ఎస్సై సంధ్యారాణి తెలిపారు.

# రాష్ట్ర ప్రభుత్వం వికలాంగులకు ఇచ్చిన హామీల అమలు కోసం ఉద్యమం

- స్థానిక సంస్థల్లో, నామినేటెడ్ పదవుల్లో రిజర్వేషన్స్ సాధన కోసం పోరాటం
- బడ్జెట్లో వికలాంగులకు నిధులు పెంచాలి
- ఆత్మగౌరవం, హక్కుల సాధన కోసం ఉద్యమించాలి
- NPRD 15వ ఆవిర్భావ దినోత్సవ జెండా ఆవిష్కరణలో వక్తలు



**అక్షరవేదం/హైదరాబాద్, చిక్కడపల్లి,ఫిబ్రవరి 22:** రాష్ట్ర ప్రభుత్వం వికలాంగులకు ఇచ్చిన హామీల అమలు కోసం,స్థానిక సంస్థల్లో, నామినేటెడ్ పదవుల్లో రిజర్వేషన్స్ సాధన కోసం పోరాటలు ఉదృతం చేస్తామని,ఆత్మగౌరవం, హక్కుల సాధన కోసంఉద్యమించాలని వక్తలు పిలుపునిచ్చారు. చిక్కాడపల్లి రాష్ట్ర కార్యాలయం వద్ద %NPRD% 15వ ఆవిర్భావ దినోత్సవసందర్భంగా జెండా ఆవిష్కరణ రాష్ట్ర అధ్యక్షులు కె వెంకట్ చేశారు.ఈ సందర్భంగా %NPRD% రాష్ట్ర అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు కె వెంకట్, యం అడివయ్య మాట్లాడుతూ జాలి, దయ, కరుణ మాకొద్దు, మా హక్కులు మాకు కావాలి అంటూ దేశ వ్యాప్తంగా వికలాంగులను ఐక్యం చేయడానికి 2010ఫిబ్రవరి 21-22 తేదీల్లో %NPRD% కలకత్తా పట్టణంలో ఏర్పడిందని,ఆత్మగౌరవం, హక్కుల సాధన కోసం వికలాంగులను సమీకరించి పోరాటాలు చేస్తుందని అన్నారు. NPRD% రాష్ట్ర కోశాధికారి ఆర్ వెంకటేష్, %DYFI% రాష్ట్ర అధ్యక్షులు కోట రమేష్, %NPRD% రాష్ట్ర సహాయ కార్యదర్శి జె దశరథ్,రాష్ట్ర కమిటీ సభ్యులు కె చంద్రమోహన్, జె మల్లేష్ ,%SFI% నగర కార్యదర్శి అశోక్ రెడ్డి, %NPRD%రాష్ట్ర నాయకులు రాజు,లక్ష్మిపతి, నర్సింగ్, లక్ష్మమ్మ, లక్ష్మణ్, లావణ్య, %SFI% రాష్ట్ర కమిటీ సభ్యులు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్యానికి దివ్యౌషదం తెల్లకల్లు...

- ప్రకృతిసిద్దంగా లభించే కల్లునే సేవించాలి
- కులవృత్తులను ప్రోత్సహించాలన్నదే మా లక్ష్యం
- ఇంగ్లీస్ మందులు ఆరోగ్యానికి హానికరమే: మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్



**అక్షర వేదం/మంథని:** తెలంగాణలో సురాపానకంగా బావించే తెల్లకల్లు ఆరోగ్యానికి దివ్య ఔషధంగా పని చేస్తుందని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ తెలిపారు. శనివారం ఉదయం మహాముత్తారం మండలం సింగారం గ్రామంలోని తాటివనంలో ఆయన తాటికల్లు సేవించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రకృతి సిద్దంగా లభించే తెల్లకల్లును ప్రతి ఒక్కరు సేవించడం ద్వారా అనేక ప్రయోజనాలు ఉంటాయన్నారు. తెల్లకల్లును డాక్టర్లు, శాస్త్రవేత్తలు సైతం చెబుతుంటారని, అనేక వ్యాధులకు ఔషధంగా పనిచేస్తుందని ఆయన వివరించారు. ప్రతి రోజు గౌడలు ఉదయం, సాయంత్రం తాటి చెట్లు ఎక్కి తాటి కల్లు తీసి మన ఆరోగ్యం కోసం కష్టపడుతుంటారని ఆయన కొనియాడారు. కులవృత్తులను ప్రోత్సహించాలన్నదే తన లక్ష్యమని, గతంలో ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో సైతం తెల్లకల్లు సేవించి కల్లు ప్రత్యేకతను చాటానని, ఈనాడు మళ్లీ మంథని కేంద్రానికి 75కిలో మీటర్ల దూరంలో ఉన్న సింగారం వచ్చి ఇక్కడి నుంచి కల్లు విశిష్టతను చెప్పడం జరుగుతుందన్నారు. ఇంగ్లీష్ మందులైన రమ్ము, బ్రాండీ, విస్కీ, బీర్లాంటివి సేవిస్తే ఆరోగ్యం చెడిపోతుందని, ఆ బాటిల్స్‌పైనే ఆరోగ్యానికి హానికరం అని రాసి ఉంటుందనే విషయాన్ని ప్రతి ఒక్కరు గుర్తించాలన్నారు. సింగారం గ్రామంలో ఆరువై పాల్లు ఉన్నాయంటే ఇక్కడ ఎక్కువ శాతం గౌడలు ఉంటారన్నారు.ప్రకృతి సిద్దంగా లభించే తెల్లకల్లును ప్రతి ఒక్కరు సేవించి సంపూర్ణ ఆరోగ్యం పొందాలని ఆయన పిలుపునిచ్చారు.

# ప్రజా ప్రభుత్వంలో అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందచేస్తాం

- ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి

**అక్షరవేదం/రంగారెడ్డి, అబ్దుల్లాపూర్ మెట్, ఫిబ్రవరి 22:** కల్యాణలక్ష్మి షాధిముభారక్ చెక్కులు పంపిణీ చేసిన ఇబ్రహీంపట్నం శాసనసభ్యులు మల్ రెడ్డి రంగారెడ్డి.తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రేస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత 6 గ్యారంటీ పథకాలు అమలు తో పాటు సంక్షేమ పథకాలు కూడా అందచేస్తున్నామని ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి తెలిపారు.శనివారం మధ్యాహ్నం అబ్దుల్లాపూర్ మెట్ మండలం రెవెన్యూ పరిధిలోని 145 మంది కల్యాణలక్ష్మి18 మంది షాధిముభారక్ లబ్ధిదారులకు సంబంధించి మొత్తం 163 మందికి 1,63,18,908/- ఒక కోటి అరవై మూడు లక్షల పద్దెనిమిది వేల తొమ్మిదివందల ఎనిమిది రూపాయల చెక్కులను పెద్ద అంబర్ పేట పరిధిలోని ఇందిరా గార్డెన్స్ లో స్థానిక %MRO% సుదర్శన్ రెడ్డి అధ్యక్షతన మల్ రెడ్డి రంగారెడ్డి లబ్ధిదారులకు అందచేశారు.ఈ సందర్భంగా %MLA% మల్ రెడ్డి రంగారెడ్డి మాట్లాడుతూ ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో ప్రతి పేదవాడికి సంక్షేమ ఫలాలు అందిస్తున్నామని అన్నారుత్వరలో అర్హులైన వారందరికీ రేషన్ కార్డులు అందజేస్తామనిఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం చేపడతామని అన్నారు పింఛన్లు కూడ ఇస్తామని అన్నారు..గత BRS ప్రభుత్వం నిర్వాకం వల్ల తెలంగాణ రాష్ట్రం అప్పుల కుప్పగా తయ్యారు అయ్యిందని అన్నారు..దశల వారీగా అన్ని కార్యక్రమాలు చేస్తామని అన్నారు.



# ఎమ్మెల్సీగా న్యాయవాదులకు అవకాశం కల్పించాలి

- ప్రముఖ న్యాయవాది జిల్లా రమణారావు విజ్ఞప్తి
- చట్టాల పైన అవగాహన కలిగిన వారిగా ప్రభుత్వానికి మంచి సలహాలు సూచనలు ఇవ్వగలరు
- సలహాలు, రివ్యూలు చేయడం వంటి కార్యక్రమాల్లో ఎక్స్ పర్ట్స్ అయిన న్యాయవాదులకు అవకాశం కల్పించాలి



హైదరాబాద్, ఫిబ్రవరి 22 (అక్షర వేదం) : టీచర్స్ ఎమ్మెల్సీ సభ్యులుగా ఏ విధంగా అయితే ప్రభుత్వం అవకాశం కల్పించిందో ప్రభుత్వం అదేవిధంగా ప్రొఫెషనల్ అయిన న్యాయవాదులకు కూడా ఎమ్మెల్సీ సభ్యులుగా అవకాశం కల్పించాలని ప్రముఖ న్యాయవాది జిల్లా రమణారావు కోరారు. ఆయన మాట్లాడుతూ చట్టాల మీద అవగాహన కలిగిన వారిగా, తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న సమస్యల పైన చట్టాలను రూపొందించేటప్పుడు సలహాలు, రివ్యూలు చేయడం వంటి కార్యక్రమాల్లో ఎక్స్ పర్ట్స్ అయిన న్యాయవాదులకు అవకాశం కల్పించాలన్నారు. భారత రాజ్యాంగం కల్పించిన ఆర్టికల్ 169 ప్రకారం భారత పార్లమెంటుకు లెజిస్లేటివ్ కౌన్సిల్ నిర్వహణ రాష్ట్రాల్లో లెజిస్లేటివ్ కౌన్సిల్ ను నెలకొల్పాలన్న, తొలగించాలన్న, పార్లమెంట్ కు హక్కులు కల్పించబడ్డాయన్నారు. కావున ఆర్టికల్ 169 ను సవరించి లేదా వివిధ రంగాలలో ఎక్స్ పర్ట్స్ అయిన వారికి ఎమ్మెల్సీ నామినేటెడ్ పోస్ట్ ఇస్తున్నారని, అదేవిధంగా న్యాయవాదులు, న్యాయ కోవిదులకు లెజిస్లేటివ్ కౌన్సిల్ సభ్యులుగా అవకాశం కల్పించినట్లయితే చట్టాల పైన అవగాహన కలిగిన వారిగా ప్రభుత్వానికి మంచి సలహాలు సూచనలు ఇవ్వగలరన్నారు. తద్వారా ప్రజలకు ప్రభుత్వానికి మేలు జరుగుతుందన్నారు. తేదీ 20.02.2025 నాటికి తెలంగాణ లెజిస్లేట్లు కౌన్సిల్ 40 మంది సభ్యులు అందులో 6 గురు నామినేటెడ్ సభ్యు మిగతా 34 మంది ఎలక్టెడ్ సభ్యులుగా ఉన్నారని పేర్కొన్నారు. లెజిస్లేటివ్ అసెంబ్లీకి, లెజిస్లేటివ్ కౌన్సిల్ ముఖ్యమైన తేడా అసెంబ్లీని లోయర్ హౌస్ అని(దిగువ సభ), లెజిస్లేటివ్ కౌన్సిల్ను అప్పర్ హౌస్(ఎగువ సభ) అని పిలవడం జరుగుతుందన్నారు. లెజిస్లేటివ్ అసెంబ్లీకి సభ్యులు డైరెక్ట్ గా ఎన్నుకోబడతారు, ముఖ్య విధి చట్టాలను తయారు చేయడం(పాసింగ్ లాస్) ఫైనాన్స్ రివ్యూ చేయడం, తనిఖీ చేయడం, లెజిస్లేటివ్ అసెంబ్లీ విధానసభ లేదా శాసనసభ అని అంటారు. విధాన పరిషత్ ను అప్పర్ హౌస్(ఎగువ సభ) అని విధాన సభ(స్టేట్ లెజిస్లేటివ్ అసెంబ్లీ)ను దిగువ సభగా పిలవబడుతుంది. భారత రాజ్యాంగంలో ఆర్టికల్ 169 ప్రకారం విధాన పరిషత్ ఏర్పాటు విధాన పరిషత్ లో 1/3 సభ్యులు ఉండాలి. విధాన పరిషత్ ను మినిమం 40 మంది సభ్యులు ఉండాలి, గవర్నర్ 1/6 వంతు విధాన పరిషత్ సభ్యులను వివిధ రకాల ఫీల్డ్స్ నుండి ఎక్స్ పర్ట్స్ ను నియమిస్తారు. జనవరి 2024 నాటికి ఆరు రాష్ట్రాలు మాత్రమే ఇండియాలో మెజిస్ట్రేటివ్ కౌన్సిల్ ఉన్నాయి. ఏపీ, బీహార్, కర్ణాటక, మహారాష్ట్ర, తెలంగాణ, ఉత్తర ప్రదేశ్ ఎగువ తెలిపిన రాష్ట్రాలలో లెజిస్లేటివ్ కౌన్సిల్ ఎగువ సభాగా, లెజిస్లేటివ్ అసెంబ్లీని దిగువసభగా పిలవడం జరుగుతుంది. లెజిస్లేటివ్ కౌన్సిల్ ను విధాన పరిషత్ అని కూడా అంటారు. లెజిస్లేటివ్ కౌన్సిల్ యొక్క ముఖ్య విధి చట్టాలను రూపొందించడం సలహాలు, రాష్ట్ర లెజిస్లేటివ్ ప్రాసెస్ ను రివ్యూ చేయడం, భారత రాజ్యాంగం లోని ఆర్టికల్ 169 లెజిస్లేబుల్ కౌన్సిల్ నిర్వహణ రాష్ట్రాలలో లెజిస్లేటివ్ కౌన్సిల్స్ నెలకొల్పాలన్న తొలగించాలన్న పార్లమెంటుకు హక్కులు కల్పించబడ్డాయి. లెజిస్లేటివ్ కౌన్సిల్ మెంబర్ గా భారతీయ పౌరుడై ఉండాలి, 30 సంవత్సరాల వయసు నిండి ఉండాలి, ఓటర్గా నమోదయి ఉండాలి, ఎం.పీగా, ఎమ్మెల్యేగా, మెంబర్గా ఉండరాదని రమణారావు వివరించారు.

# అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియాలలో పర్యటించిన డైరెక్టర్ పి అండ్ పి



అక్షరవేదం/రామగిరి: సింగరేణి సంస్థ డైరెక్టర్ ప్లానింగ్ అండ్ ప్రాజెక్ట్స్ కొప్పుల వెంకటేశ్వర్లు శనివారం అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియాలో పర్యటించారు. నూతనంగా డైరెక్టర్ ప్లానింగ్ అండ్ ప్రాజెక్ట్స్ గా పదవి భాద్యతలను స్వీకరించి మొదటి సారిగా జి.యం. కార్యాలయానికి విచ్చేసిన వారిని అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వర రావు ఇతర అధికారులు సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా సంబధిత అధికారులతో అడ్రియాల లాంగ్ వాల్ ప్రాజెక్ట్ సంబంధించిన సాల్వేజింగ్ పనులు తదితర అంశాలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఇంజినీర్ కె.యాదయ్య,ఎస్వోటు జియం బండి సత్యనారాయణ,పర్సనల్ విభాగాధిపతి బి.సుదర్శనం,అధికారులు రాజేంద్ర కుమార్, టి.రఘురాం,పి.డి.సుధాకర్,షబిరుద్దీన్,రాజేశం, మతీన్ హుస్సేన్,తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల కలలు సాకారం కావాలి

- కృషి, సమర్పణే విజయానికి మార్గం పరకాల ఎస్ఐ శివకృష్ణ

అక్షర వేదం/పరకాల: పదవ తరగతి విద్యార్థుల ప్రతిభను వెలికితీసేందుకు ఎస్ఎఫ్ఐ హనుమకొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో టాలెంట్ టెస్ట్ పరీక్ష ఘనంగా నిర్వహించబడింది. శనివారం పరకాల పట్టణంలోని శారద లిటిల్ ఫ్లవర్, చైతన్య, ఎస్ఆర్ డిజి, బాలాజీ స్కూల్స్‌లలో ఈ పరీక్ష జరిగింది. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన పరకాల ఎస్ఐ శివకృష్ణ పరీక్షా పత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "విద్యార్థులు కష్టపడి చదివి, ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలి. కేవలం మంచి మార్కులు మాత్రమే కాకుండా, నిజమైన విజయం సమాజానికి సేవ చేయడంలో ఉంది" అని సూచించారు. విద్యార్థులు తల్లిదండ్రులకు గర్వకారణంగా మారి, ఊరి పేరు నిలిపేలా ముందుకు సాగాలని ఆయన అన్నారు. అదేవిధంగా, చేడు అలవాట్లకు దూరంగా ఉండి, మంచిని అలవర్చుకోవాలని సూచించారు. శారద హై స్కూల్ చైర్మన్ సత్యం, ఎస్ ఆర్ డిజి ప్రిన్సిపల్ విజయశ్రీ, ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు బొచ్చు కళ్యాణ్, జిల్లా కమిటీ సభ్యులు మడికొండ ప్రశాంత్, బొజ్జ హేమంత్, బొచ్చు ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు. విద్యార్థుల భవిష్యత్తును మెరుగుపరిచే లక్ష్యంతో ఏర్పాటు చేసిన ఈ టాలెంట్ టెస్ట్, మంచి విజయం సాధించిందని నిర్వాహకులు తెలిపారు.



# రామగుండంలో "పోలీస్ దర్బార్"

- పోలీసులు, సిబ్బంది సమస్యల పరిష్కారానికే దర్బార్: సీపీ




అక్షర వేదం/రామగుండం కమిషనరేట్ : ఫిబ్రవరి 22: రామగుండం కమిషనర్ ఆఫ్ పోలిస్ ఎం. శ్రీనివాస్ ఆదేశాల మేరకు కమీషనరేట్ హెడ్ క్వార్టర్స్‌లో శనివారం స్పెషల్ పార్టీ, క్యూ ఆర్ టి సిబ్బంది, అధికారులకు "దర్బార్" నిర్వహించారు. ఈ కార్యక్రమాని సీపీ హాజరై స్పెషల్ పార్టీ, క్యూ ఆర్ టి సిబ్బంది తో మాట్లాడి సమస్యలను, వినతులను ఒక్కొక్కరిని అడిగి తెలుసుకున్నారు. సిబ్బంది అడిగిన సమస్యలను వెంటనె పరిష్కరిస్తామని అన్నారు. ఏలాంటి సమస్య ఉన్న దర్బార్ లో చెప్పడం ఇబ్బందిగా ఉంటే ఆఫీస్ కి వచ్చి నేరుగా కలిసి చెప్పవచ్చు అన్నారు. స్పెషల్ పార్టీ, క్యూ ఆర్ టి పోలీస్ విధి నిర్వహణలో భాగంగా ఎన్నో పని ఒత్తిళ్లను ఎదుర్కోనాల్సి వుంటుందన్నారు. క్రమ శిక్షణ, ప్రణాళికబద్ధంగా విధులు నిర్వహించడం ద్వారా ఒత్తిళ్లను అధిగమించవచ్చని, వ్యక్తిగత కారణాలతో ఎదురయ్యే మానసిక ఒత్తిళ్లు చాలా ప్రమాదకరమని కొన్ని సందర్భాల్లో ఈ ఒత్తిళ్ల కారణంగా ఆరోగ్య సమస్యలు ఎదుర్కోనాల్సి వస్తుంది. కొన్ని సందర్భాల్లో ఒత్తిళ్లు తట్టుకోలేక క్షణికావేశంలో తీసుకునే నిర్ణయాలతో కుటుంబం రోడ్డున పడుతుందన్నారు. సిబ్బంది క్రమశిక్షణతో డ్యూటీ లను నిర్వర్తించాలని రామగుండం కమిషనరేట్ కి, తెలంగాణ పోలీస్ కి మంచిపేరు తీసుకురావాలన్నారు. పోలీస్ శాఖ ప్రతిష్ట కి భంగం కలిగించే విధంగా ప్రవర్తిస్తే శాఖ పరమైన చర్య తీసుకోవడం జరుగుతుందని సీపీ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ అడ్మిన్ సీ. రాజు, ఏఆర్ ఏసీపీ ప్రతాప్, ఆర్ఐ లు దామోదర్, శ్రీనివాస్, ఆర్ ఎస్ఐ లు, సిబ్బంది పాల్గొన్నారు.

# గాయత్రి విద్యానికేతన్‌లో యుకెజి విద్యార్థుల గ్రాడ్యుయేషన్ డే..



అక్షర వేదం/పెద్దపల్లి: పెద్దపల్లి పట్టణంలోని గాయత్రి విద్యానికేతన్ లో యుకెజి విద్యార్థుల గ్రాడ్యుయేషన్ డే కార్యక్రమాన్ని సిరి ఫంక్షన్ హాల్ లో అట్టహాసంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన గాయత్రి విద్యా సంస్థల ఛైర్మన్ అల్లెంకి శ్రీనివాస్ – రజనీ దేవి దంపతులు జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం ఆయన కార్యక్రమానికి హాజరైన విద్యార్థినీ విద్యార్థులు,పోషకులను ఉద్దేశించి మాట్లాడుతూ చిన్నారుల జీవితంలో ఈ ప్రీ ప్రైమరీ విద్య అనేది అత్యంత కీలక పాత్ర పోషిస్తుందని అన్నారు. ఎందుకంటే వారి ఉజ్వల భవిష్యత్ కి పునాది ఇక్కడే నిర్మితమవుతుందని,ఈ మూడు సంవత్సరాలు నర్సరీ, ఎల్ కె జి,యు కె జి తరగతుల్లోనే వారికి ముందు తరగతులకు అవసరమైన ప్రాథమిక జ్ఞానం లభిస్తుందన్నారు. అలాంటి ప్రత్యేకత కలిగిన ఈ యుకెజి ని పూర్తి చేసుకొని వచ్చే సంవత్సరం ప్రైమరీ విద్య లోకి ప్రవేశించడం అనేది వారికి ఒక మధురానుభూతిని కలిగిస్తూ, ఒక గొప్ప జ్ఞాపకంగా మిగిలిపోవాలనే ఆలోచనతో గ్రాడ్యుయేషన్ డే కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా పలువురు యుకెజి విద్యార్థులు ప్రదర్శించిన నృత్యాలు అందరినీ అలరించాయి. అనంతరం విద్యార్థినీ విద్యార్థులకు సర్టిఫికెట్లు ప్రదానం చేశారు. కార్యక్రమం విజయవంతం చేయడంలో కృషి చేసిన ఉపాధ్యాయినీలను అభినందించారు. తమ చిన్నారి యుకెజి విద్యార్థులకు ఒక తీయని జ్ఞాపకంగా మిగిలేలా గ్రాడ్యుయేషన్ డే కార్యక్రమాన్ని నిర్వహించిన గాయత్రి విద్యా సంస్థల యాజమాన్యాన్ని పోషకులు అభినందించారు. ప్రిన్సిపాల్ విజయ్,పిఇటి స్రవంతి, ఉపాధ్యాయినీలు సౌమిని, రాజమణి,ఆఫ్రీన్,రమ్య, విద్యార్థినీ విద్యార్థులు, పోషకులు పాల్గొన్నారు.

# కృష్ణవేణి స్కూల్ విద్యార్థులను అభినందించిన మంత్రి



అక్షర వేదం/మంథని: కృష్ణవేణి హై స్కూల్ విద్యార్థులు ఎండి సిరాజ్ హుస్సేన్, శక్తి స్వరూప్ సాత్విక్ లను శనివారం మంథని పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో తెలంగాణ ఐటి,పరిశ్రమలు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుదిల్ల శ్రీధర్ బాబు అభినందించారు. 68వ నేషనల్ స్కూల్ గేమ్స్ అండర్ 17 విభాగంలో కృష్ణవేణి హై స్కూల్ విద్యార్థులు పాల్గొన్న సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు అభినందించి జీవితంలో ఉన్నత స్థాయిలో ఎదగాలని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ఎస్ జి ఎఫ్ సెక్రెటరీ కొమురోజు శ్రీనివాస్, కృష్ణవేణి హై స్కూల్ ప్రిన్సిపాల్ జాఫర్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## కేంబ్రిడ్జ్ మాంటిస్సోరి ప్రీ-స్కూల్‌లో

# కిడో సైన్స్ ఎగ్జిబిషన్

అక్షర వేదం/హనుమకొండ, ఫిబ్రవరి 22 : హనుమకొండ 56 వ డివిజన్ గోపాల్‌పూర్ లో జరిగిన కేంబ్రిడ్జ్ మాంటిస్సోరి ప్రీ-స్కూల్ కిడో సైన్స్ ఎగ్జిబిషన్ లో ముఖ్య అతిథిగా వరంగల్ అర్బన్ జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు కే ఆర్ దిలీప్ రాజు పాల్గొని పిల్లలను ప్రోత్సహించి, వారిని సంతోషపెట్టారు. హన్మకొండ కాంగ్రెస్ నాయకులు విష్ణు వర్ధన్ రెడ్డి, హన్మకొండ జిల్లా యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు RTA (HNK) సభ్యుడు పల్లకొండ సతీష్,కాంగ్రెస్ నాయకులు జన్నపురెడ్డి రుగ్వేద్ రెడ్డి, కౌటిల్ రెడ్డి,వంశీ కృష్ణ ,చంద్రమోహన్, హన్మకొండ మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు డోలి సాగర్‌లు పాల్గొన్నారు





# వేలాల జాతర ఏర్పాట్లను పరిశీలించిన డీసీపీ

అక్షర వేదం/మంచిర్యాల: ఫిబ్రవరి 22: కమిషనరేట్ పరిధిలోని మంచిర్యాల జోన్ జైపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో మహాశివరాత్రి సందర్భంగా ఫిబ్రవరి 26 నుండి 28 వరకు జరిగే వేలాల జాతర ఏర్పాట్లను మంచిర్యాల డీసీపీ ఏ. భాస్కర్ పోలీస్ అధికారులతో కలిసి వేలాల గుట్టపైన,గ్రామంలో గల దేవాలయం,తదితర ప్రాంతాలను పరిశీలించారు. ఈ సందర్భంగా డీసీపీ మాట్లాడుతూ ప్రజలకు, భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని,ఏలాంటి ప్రమాదాలు జరగకుండా రోడ్డు మరమ్మతులు చేయించాలని జాతర సమయంలో ట్రాఫిక్ సమస్యలు, జాతరకు వచ్చిన భక్తులకు దేవుడి దర్శనం గోదావరి నది లో స్నానం గట్టాల సమస్యల పై సూచనలు చేశారు. ఈ పర్యవేక్షణలో డీసీపీ వెంట జైపూర్ ఏసీపీ వెంకటేశ్వర్లు, శ్రీరాంపూర్ సీఐ వేణు చందర్, జైపూర్ ఎస్ఐ శ్రీధర్, తదితరులు పాల్గొన్నారు.

# కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ



అక్షరవేదం/మేడ్చల్ మల్కాజిగిరి, ఉప్పల్,ఫిబ్రవరి 22: ఉప్పల్ మున్సిపల్ కార్యాలయం ఉప్పల్ మండలానికి చెందిన 116 మంది లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి షాధి మరియు ముభారాక్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఇచ్చిన హామీలలో కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ లబ్ధిదారులకు గత ప్రభుత్వం ఇచ్చిన ఒక లక్ష 116 రూపాయలతో పాటు తులం బంగారం కూడా ఇస్తామని హామీ ఇచ్చారు ఇచ్చిన హామీ ప్రకారం లబ్ధిదారులకు తులం బంగారం కూడా ఇస్తే పేదింటి ఆడపిల్లలకు ఎంతో లాభం చేసినట్లు ఉంటుందని ఇకనైనా రాబోయే లబ్ధిదారులకు తులం బంగారం కూడా అందజేయాలని కోరారు ఈ కార్యక్రమంలో మల్లాపూర్ డివిజన్ కార్పొరేటర్ దేవేందర్ రెడ్డి, నాచారం డివిజన్ కార్పొరేటర్ శాంతి సాయి జెన్ శేఖర్, చిలుక నగర్ డివిజన్ కార్పొరేటర్ గీత ప్రవీణ్ ముదిరాజ్, హబ్సిగూడ డివిజన్ కార్పొరేటర్ చేతన హరీష్, రామంతా పూర్ డివిజన్ కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకట్ రావు, MROకార్యాలయ సిబ్బంది ,BRS నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రభుత్వ డాక్టర్ నిర్లక్ష్యం వల్ల తల్లి మృతి..



అక్షరవేదం/పెద్దపల్లి: పెద్దపల్లి మాతా శిశు ఆసుపత్రి వైద్యుల నిర్లక్ష్యం వల్ల తల్లి మరణించింది. పెద్దపల్లి మండలం పెద్దబొంకురు గ్రామనికి చెందిన కలవైన.సౌమ్య వై ఫ్ ఆఫ్.నవీన్ శుక్రవారం ఉదయం 21 రోజున పెద్ద ఆపరేషన్ చేయగా రాత్రి 2 గంటలకు సీరియస్ కండీషన్ లో తల్లి ఉందని కరీంనగర్ హాస్పిటల్ కు పంపించారు. అక్కడి డాక్టర్లు తల్లి చనిపోయింది. అని తెలిపారు. పదే పదే ఇలా అవుతున్నా ఎందుకు ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తోంది,పేద ప్రాణాలకు విలువ లేదా?తల్లి మరణానికి ఎవరు కారకులు? ప్రభుత్వం వారి పైన ఎలాంటి చర్యలు తీసుకుంటుంది. ఆస్పత్రిలో పండంటి మగ బిడ్డకు జన్మనిచ్చిన తల్లి మరణించడంతో ఆ బిడ్డ ఇప్పుడు అనాథ తనకి తల్లి ప్రేమను ఎవరు చూపిస్తారు.

## మృతుని కుటుంబానికి పరామర్శ

### - 50 కేజీల బియ్యం అందజేసిన బీఆర్ఎస్ పార్టీ ములుగు నియోజకవర్గ ఇన్చార్జి బడే నాగ జ్యోతి



అక్షర వేదం/ములుగు జిల్లా,ఫిబ్రవరి 22: తాడ్వాయి మండల కేంద్రంలోని కొడిశేల గ్రామానికి చెందిన పిడబోయిన లక్ష్మయ్య ఇటీవల మృతి చెందగా వారి కుమారులైన సతీష్ వెంకన్న వారి కుటుంబ సభ్యులను బీఆర్ఎస్ పార్టీ ములుగు నియోజకవర్గ ఇన్చార్జ్ బడే నాగజ్యోతి స్థానిక నాయకులతో కలిసి వెళ్లి పరామర్శించి వారికి 50 కేజీల బియ్యాన్ని అందజేసి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు ఈ కార్యక్రమంలో ఆమె వెంట బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు దండగుల మల్లయ్య మాజీ జెడ్పిటిసి రామ సహాయం శ్రీనివాస్ రెడ్డి మాజీ వైస్ ఎంపీపీ పాయం నరసింహారావు యాప నారాయణ చేల లక్ష్మి మంకిడి లక్ష్మి పిడబోయిన సుగుణ నాలి కాంతారావు ఇర్ప విజయ నాలి రమేష్ చింత సమ్మక్క పాయం నర్సింగారావు ఊకే రమేష్ చెన్నూరి వెంకన్న పాయం లక్ష్మీనారాయణ పాల్గొన్నారు

## కురవి వీరభద్రుడికి 300 గ్రాముల వెండి కుంభహారతి బహుకరణ...



అక్షర వేదం/కురవి, ఫిబ్రవరి 22: తెలంగాణలోనే ప్రసిద్ధిగాంచిన పుణ్యక్షేత్రాలలో ఒకటిగా పేరుగాంచిన పుణ్యక్షేత్రమైన కురవి వీరభద్ర స్వామి కీ ఖమ్మం వాస్తవ్యులు వేదం నరేష్ కుమార్ శర్మ అనే భక్తుడు 300 గ్రాముల వెండి కుంభ హారతి ని బహుమానంగా దేవస్థానానికి ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో శ్రావణ సత్యనారాయణ, ఆలయ చైర్మన్ కొర్ని రవీందర్ రెడ్డి, ధర్మకర్తలు, బాలగాని శ్రీనివాస్, భక్తులు పాల్గొన్నారు.

## బావిలో పడి వివాహిత మృతి

### - కేసు నమోదు చేసిన ఎస్.ఐ తిరుపతి

అక్షర వేదం/బయ్యారం క్రైమ్, ఫిబ్రవరి 22: మండల కేంద్రంలోని రుద్రమదేవి కాలనీ చెందిన బత్తుల ఉష ( 32) బావిలో పడి మృతి చెందినది. ఎస్సై తిరుపతి తెలిపిన వివరాల ప్రకారం మృతురాలి భర్త బత్తుల అప్పయ్య ల మధ్య కుటుంబ విషయంలో శుక్రవారం మాట మాట అనుకొని భర్త ఇంటి నుండి బయటకు వెళ్లిన అనంతరం బార్య ఇంట్లో కనిపించక పోవడంతో అన్ని ప్రాంతాలలో వెతికినా దొరికక పోవడంతో ఇంటి పక్కనే బావిలో మృతి దేహం కనిపించడంతో పోలీసులకు సమాచారం ఇవ్వడం తో మృతురాలి అన్న పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.మృతు రాలికి ఇద్దరు చిన్న పిల్లలు ఉన్నట్లు తెలిపారు.

## బయ్యారంలో కబడ్డీ 'షూట్ అవుట్ కం లీగ్ మ్యాచ్'

అక్షర వేదం/బయ్యారం క్రీడ, ఫిబ్రవరి 22: కబడ్డీ క్రీడకు పూర్వ వైభవాన్ని తీసుకు వచ్చేందుకు బయ్యారం స్పోర్ట్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉమ్మడి మూడు జిల్లాల స్థాయి కబడ్డీ షూట్ అవుట్ కం లీగ్ మ్యాచ్ లు శనివారం అట్టహాసంగా ప్రారంభించారు. ఖమ్మం, వరంగల్, నల్గొండ జిల్లాల స్థాయి పోటీలను సీనియర్ క్రీడాకారులు ప్రారంభించారు. ఈ పోటీలలో మొదటి మ్యాచ్ కాలనీ నాచారం వర్సెస్ (ఆలేరు) ఇస్రా తండ మధ్య జరిగింది. ఈ మ్యాచ్ లో కాలనీ నాచారం జట్టు విజయం సాధించింది. బయ్యారం స్పోర్ట్స్ క్లబ్ సారథ్యంలో కబడ్డీ క్రీడలు మొదటి సరిగా మ్యాట్ పై నిర్వహించడం వల్ల క్రీడాకారులకు జిల్లా,రాష్ట్ర స్థాయిలో అదే అనుభవం వస్తుందని నిర్వాహకులు తెలిపారు.ఈ కబడ్డీ పోటీలు నిర్వహణ కార్యక్రమంలో కబడ్డీ క్రీడాకారులు, వ్యాయామ ఉపాధ్యాయులు,కబడ్డీ సంఘాల ప్రతినిధులు, క్రీడాభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# నరేందర్ రెడ్డికి మొదటి ప్రాధానత్య ఓటు వేసి గెలిపించండి

### ● రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పిలుపు



హైదరాబాద్, ఫిబ్రవరి 22 (అక్షర వేదం) : 27వ తేదీన జరిగే పట్టభద్రుల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నరేందర్ రెడ్డిని గెలిపించాలని రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పిలుపునిచ్చారు. కరీంనగర్ డిసిసి కార్యాలయంలో ఎమ్మెల్యేలు కవ్వంపల్లి సత్యనారాయణ, ఆది శ్రీనివాస్, మేడిపల్లి సత్యం ఇతర ముఖ్య నేతలతో కలిసి మీడియా సమావేశంలో మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ ఇక్కడ మెజారిటీ ఎక్కువ తేవాలని అందరం కలిసి తమ కార్యక్రమాలు కొనసాగిస్తున్నాం అన్నారు. 24వ తేది సాయంత్రం 4 గంటలకు ఎస్ఆర్ఆర్ కాలేజి గ్రౌండ్ లో సీఎం రేవంత్ రెడ్డి, పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్, ఇంచార్జి మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, జిల్లా మంత్రులుగా తాను శ్రీధర్ బాబు ఈసభలో పాల్గొంటారని తెలిపారు. ప్రజా పాలన వచ్చిన తర్వాత ఎలాంటి కార్యక్రమాలు చేపట్టమో ముఖ్యమంత్రి చెప్తారన్నారు. పట్టభద్రులు ఆలోచన చేయాలి కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయాలన్నారు. తాము 8 మంది ఎమ్మెల్యేలం జిల్లా అభివృద్ధి కార్యక్రమాలు మా బాధ్యతగా తీసుకుపోతున్నాం అన్నారు. సిరిసిల్లలో వాళ్ళు పెండింగ్ పెట్టిన బకాయిలు తీర్చడంతో పాటు అక్కడ వారికి ఉపాధి కల్పించాం అన్నారు. మహిళా సంఘాలకు ఇచ్చే చీరల ఆర్డర్ ఇచ్చాం వారికి అండగా నిలబడ్డం అన్నారు. వేములవాడలో ఆలయ అభివృద్ధి, నితన్నదాన సత్రం ముఖ్యమంత్రి నిధులు కేటాయించి, శంకు స్థాపన చేశారన్నారు. గత ప్రభుత్వం ఆలయ అభివృద్ధికి ఒక్క రూపాయి ఇవ్వలేదన్నారు. మిడ్ మానేరు ముంపు గ్రామాల సమస్య రావణ కాష్టగా మారితే ఆ గ్రామ అల్లుడిని అని చెప్పుకునే ముఖ్యమంత్రి మీరు ఏం చేశారని ప్రశ్నించారు. మా ప్రభుత్వం బాధితులకు 4600 ఇండ్లు సంక్షన్ చేసిందన్నారు. శాతవాహన యూనివర్సిటీ కాంగ్రెస్ ప్రభుత్వంలో ఏర్పడిందన్నారు. కాలేజి అభివృద్ధి అనేక రకాలుగా కృషి చేశాం అన్నారు. యూనివర్సిటీకి లా కాలేజీ, ఇంజనీరింగ్ కాలేజీ రాబోతుందన్నారు. చొప్పదండి నియోజకవర్గంలో కొండగట్టు ఆలయం, నారాయణపూర్ రిజర్వాయర్ పూర్తి కాబోతుందన్నారు. హుస్నాబాద్ లో గౌరవెల్లి గండి పల్లె ప్రాజెక్ట్ పూర్తి కాబోతుందన్నారు. మానకొండూరులో ఐటీ పార్టీ కవ్వంపల్లి ఆధ్వర్యంలో అభివృద్ధి, హుజురాబాద్ నియోజకవర్గంలో కరీంనగర్ అభివృద్ధిపై ఐక్యంగా ముందుకు పోతున్నాం అన్నారు. జిల్లాకు సంబంధం లేని వ్యక్తులు మాట్లాడితే మేం చేస్తం అంటే మాట్లాడే పరిస్థితి లేదన్నారు. ఉత్తర తెలంగాణలోని ప్రతి జిల్లాలో తాము 50 శాతం ఉన్నాం అన్నారు. మొదటి ఓటు తో గెలవాలనే ప్రయత్నం కొనసాగిస్తున్నాం అన్నారు. రేపు ఎల్లుండి క్షేత్ర స్థాయిలో ఓటరును కలవాలన్నారు. రైతులు, విద్యార్థుల పక్షాన అనేక రకాలుగా అందరం కలిసి శ్రమ పడుతున్నాం అన్నారు. ప్రభుత్వం పక్షాన అమ్మ ఆదర్శ పాఠశాలల ద్వారా మౌలిక సదుపాయాలు, ఇంటిగ్రేటెడ్ స్కూల్స్, డైట్ ఛార్జీల పంపు,టీచర్ల బదిలీలు, ప్రమోషన్లు, 55 వేల ఉద్యోగాలు ఆర్టీసీలో ఉచిత ప్రయాణం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, 500కి గ్యాస్, సన్న వడ్లకు 500 బోనస్, రెండు లక్షల రూపాయల రుణమాఫీ ఇలా ఎన్నో చేశాం అన్నారు. రైతు భరోసా ,ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డులు, ఇందిరమ్మ భరోసా పంపిణీ ఎన్నో కార్యక్రమాలు చేపడుతున్నాం అన్నారు. బిఆర్ఎస్ ఆర్థిక విధ్వంసం చేసిన మేము ఎన్నో కార్యక్రమాలు ముందుకు తీసుకుపోతున్నాం అన్నారు. బండి సంజయ్ రెండు సార్లు ఎంపీ రెండు సార్లు కేంద్రంలో అధికారంలో ఉంది బండి సంజయ్ ఆరు ఏళ్లలో కరీంనగర్ పార్లమెంటుకి తెలంగాణకి ఏం తెచ్చారో తెచ్చిన తర్వాత ఓట్లు అడగాలన్నారు. తాను మాజీ పార్లమెంట్ సభ్యుడిగా ఏం చేశానో చెప్పుకునే ధైర్యం ఉందన్నారు. పాస్ పోర్ట్ ఆఫీస్, తిరుపతి రైలు, మోడల్ స్కూల్, కేంద్రీయ విద్యాలయాలు ఎన్నో చేశాం అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కుల గణన చేస్తే అఫిడవిట్ ఇచ్చిన పార్టీ, రేపు రిజర్వేషన్లకు సంబంధించి తెలంగాణ శాసన సభలో చట్టబద్దం చేసిన తరువాత విద్యా ఉపాధి అవకాశాల్లో కేంద్రంలో బిల్లు తెచ్చే బాధ్యత మీది మిమ్మల్ని వదిలిపెట్టం అన్నారు. రంజాన్ మాసంలో ఉద్యోగులకు కొంచెం ముందుగానే పంపిస్తారని, ఆంధ్రప్రదేశ్ లో పొత్తులో ఉన్న మీరు మాకన్నా రెండు రోజుల ముందే జీవో ఇచ్చారు. ఇక్కడ మత రాజకీయాలు చేస్తున్నారని అన్నారు. శాసన సభ్యులం, పోటీ చేసిన నాయకులం అందరం కలిసి విజ్ఞప్తి చేస్తున్నాం అన్నారు. పట్టభద్రులు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని గెలిపించాలన్నారు. 24 న ఎస్ఆర్ఆర్ డిగ్రీ కాలేజిలో జరిగే పట్టభద్రుల సమావేశానికి పట్టభద్రులు వచ్చి ప్రతి ఒక్కరు పాల్గొనాలన్నారు. బీసీల్లో కూడా ముస్లింలు ఉన్నారని, బీసీల జనాభా 56 శాతం ఉందన్నారు. ఈరోజు తీసుకున్న నిర్ణయం బలహీన వర్గాల్లో మార్పు తీసుకురాబోతుందన్నారు. కాంగ్రెస్ పార్టీ బలపరుస్తున్న ప్లానింగ్ డిపార్ట్మెంట్ తెలంగాణ ప్రభుత్వ శాఖ, బీసీ కమిషన్ దగ్గర సిబ్బంది లేదన్నారు. బీసీ మంత్రిగా తెలంగాణ కుల సర్వేలో సిఎస్ ఆధ్వర్యంలో ప్లానింగ్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో లక్ష మంది ఉద్యోగులతో సర్వే జరిగిందన్నారు. పట్టభద్రులను కొనుక్కుంట అనే వ్యక్తికి ఓటు అవసరమా పట్టభద్రులు ఆలోచించాలన్నారు.

# జనాభా దామాషా ప్రకారం స్థానిక ఎన్నికల్లో రిజర్వేషన్లు ఖరారు చేయాలి

### ● బీసీ కులగణన దేశానికే ఆదర్శం ● రేవంత్ నాయకత్వంలో సామాజిక న్యాయం ● బీసీలంతా ముఖ్యమంత్రి రేవంత్ కు రుణపడి ఉంటాం.. ● ముదిరాజ్ లను బీసీడీ నుంచి బీసీఏలోకి మార్చండి ● ముఖ్యమంత్రికి వినతిపత్రం నీలం మధు ముదిరాజ్ అందజేత.. ● సీఎం రేవంత్ ఆధ్వర్యంలో పూలే భవన్ లో బీసీ ముఖ్య నేతల సమావేశం



అక్షర వేదం/సంగారెడ్డి జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 22: తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన బీసీ కుల గణన ద్వారా జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లు కల్పించాలని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ కంటెస్టెడ్ క్యాండిడేట్ నీలం మధు ముదిరాజ్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కోరారు. శనివారం జ్యోతిరావు పూలే భవన్ (ప్రజా భవన్ ) లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో బీసీ కుల గణన, బీసీ రిజర్వేషన్లు, అసెంబ్లీలో బిల్లు అంశంపై బీసీ ముఖ్య నేతలతో నిర్వహించిన సమావేశంలో నీలం మధు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి జ్యోతిరావు పూలే చిత్రపటాన్ని బహూకరించి ఘనంగా సత్కరించి బీసీల అభ్యున్నత్తికై టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క గారి సమక్షంలో వినతి పత్రం అందించారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన బీసీ కులగణన ద్వారా బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల చట్టం కోసం అసెంబ్లీలో బిల్లు పెట్టే అంశంతో పాటు బీసీల సంక్షేమానికి అమలు చేస్తున్న కార్యక్రమాలపై చర్చించారు. ఇప్పటివరకు తమ వివరాలు నమోదు చేయని వారి కోసం ప్రత్యేకంగా మరొకసారి స్పెషల్ కులగణన డ్రైవ్ ను ఏర్పాటు చేసిన విషయం పై చర్చ జరిగింది. ఈ సమావేశానికి హాజరైన పలువురు బీసీ నాయకులు ముఖ్య నేతలు తమ తమ అభిప్రాయాలను వెల్లడించారు. ఈ సందర్భంగా నీలం మధు జనాభా దామాషా ప్రకారం బీసీ లోని అన్ని కులాలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రాతినిధ్యం రిజర్వేషన్లు కల్పించే అంశం ముఖ్యమంత్రి దృష్టికి తీసుకొని వచ్చారు. దానికి తోడు చిరకాలంగా ముదిరాజుల డిమాండ్ అయిన బీసీ "డీ" నుంచి బీసీ "ఏ" లోకి చేర్చాలని ముఖ్యమంత్రిని కోరారు. అనంతరం నీలం మధు మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయత్వంలోని ప్రజా ప్రభుత్వం ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పాలన కొనసాగిస్తు దీర్ఘ కాల డిమాండ్లను పరిష్కరించే విధంగా నిర్ణయాలు తీసుకుంటుందన్నారు. జనాభా ప్రాతిపదికన అన్ని వర్గాలకు రాజకీయ అవకాశాలు కల్పించేందుకు కృషి చేస్తూ బీసీ కుల గణన చేపట్టి 42 శాతం బీసీ రిజర్వేషన్లను ఖరారు చేస్తూ అసెంబ్లీ లో చట్టబద్ధత కల్పిస్తున్నారని తెలిపారు. ఇందు కోసం ప్రత్యేక అసెంబ్లీ సమావేశాలు ఏర్పాటు చేసి త్వరలో రాజ్యాంగ అంశాలకు అనుగుణంగా బిల్లును ఆమోదించనున్నారని చెప్పారు. దేశంలో ఎక్కడలేని లేనివిధంగా చారిత్రాత్మక నిర్ణయాలు తీసుకుంటున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి యావత్ బీసీ సమాజం రుణపడి ఉంటుందని స్పష్టం చేశారు. యావత్ దేశం అబ్బురపడేలా నిర్ణయం తీసుకున్న రేవంత్ ప్రభుత్వానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అసెంబ్లీ లో చట్టబద్ధత తర్వాత అన్ని వర్గాలకు రాజకీయంగా అవకాశాలు పెరుగుతాయని వ్యాఖ్యానించారు. మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కార్పొరేషన్ చైర్మన్లు,బీసీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# అగ్రకులాల నోట్లను తిరస్కరించి, ఓట్లను బీసీలకు వేయండి

### ● ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీసీ అభ్యర్థి పూల రవీందర్ గెలుపు ● రాష్ట్ర రాజకీయాలకు మలుపు ● బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్




అక్షర వేదం/ఖమ్మం, ఫిబ్రవరి 22 : అగ్రకులాల నోట్లను తిరస్కరించి, ఓట్లను బీసీలకు వేసి, ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీసీ అభ్యర్థి పూల రవీందర్ గెలుపు రాష్ట్ర రాజకీయాలకు మలుపుగా మార్చాలని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ అన్నారు. ఖమ్మం ప్రెస్ క్లబ్ లో శనివారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ... ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలో జరుగుతున్న ఎమ్మెల్సీ ఎన్నికలలో బిసి అభ్యర్థ పూల రవీందర్ ను బీసీలంతా ఏకమై భారీ మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. బీసీలను గెలిపించడం ద్వారా రాష్ట్రంలో బీసీల రాజకీయ శకం ప్రారంభమవుతుందని, రాష్ట్ర రాజకీయాలను, రేపటి భవిష్యత్ ను బీసీలే శాసించనున్నారని ధీమా వ్యక్తంచేశారు. ఖమ్మం జిల్లా కేంద్రంలోని ప్రేస్ క్లబ్ లో బీసీ ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర అధ్యక్షులు సుంకర శ్రీనివాస్ ఆధ్వర్యంలో బీసీ సంఘాల సమావేశంలో శ్రీనివాస్ గౌడ్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలో జరుగుతున్న ఎమ్మెల్సీ ఎన్నికలలో బీసీ అభ్యర్థులను గెలిపించడానికి బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఈనెల 17 నుండి 26వ తేదీ వరకు ఎన్నికలు జరిగే జిల్లాలో "ఓటు మనదే – సీటు మనదే", "మేము ఎంతో మాకు అంత" అనే నినాదంతో ప్రచార యాత్ర నిర్వహిస్తున్నామని అన్నారు. ఈ ఎన్నికల్లో పార్టీలకతీతంగా బీసీ అభ్యర్థి పూల రవీందర్ ను బీసీ, ఎస్సీ, ఎస్టీ మైనార్టీలు అంతా సంఘటితమై గెలిపిస్తే రాష్ట్ర రాజకీయాలలో అగ్రకుల అహంకార రాజకీయాలకు అడ్డుకట్ట వేసి, రాబోయే రోజుల్లో తెలంగాణ రాష్ట్రానికి బీసీ సీఎం కావడం ఖాయమని అన్నారు. నల్గొండ–ఖమ్మం–వరంగల్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో మొత్తం 27 వేల ఓట్లు ఉంటే కేవలం 2000 ఓటు మాత్రమే రెడ్డి సామాజిక వర్గానికి ఉన్నాయని మిగతా 25 వేల ఓట్లు బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలే ఉన్నాయని ఐదు శాతం కూడా లేని రెడ్డి సామాజిక వర్గానికి చెందిన వారు నలుగురు అభ్యర్థులు నిలబడితే 90 శాతం ఉన్న బీసీలు ఒక్కరే ఉన్నారని దీనితో బీసీల ఓటు బీసీలు వేసుకున్న 100శాతం విజయం సాధించి తీరుతారని ఆయన ఆశాభవం వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రంలో 5 శాతం ఉన్న రెడ్డి సామా జిక వర్గానికి అన్ని ఉపాద్యాయ సంఘాలు గెలుపు గుర్రాల పెరుతో రెడ్లకు బి ఫామ్ లు ఇచ్చాయని, బీసీలకు మాత్రం టికెట్లు నిరాక రించి బహుజనులను అవమానించారని, అందుకే ఈ ఎన్నికలలో నల్లగొండ, వరంగల్, ఖమ్మం నియోజకవర్గంలో ఓటును ఆయుధంగా చేసుకుని రెడ్ల పాలనకు బహుజనులు అంతా ఏకమై వారికి చరమగీతం పాడాలంటే ప్రస్తుతం జరిగే ఎమ్మెల్సీ ఎన్నికల్లో "బీసీల ఓటు బీసీలకే" వేయాలని పేర్కొన్నారు. ఎమ్మెల్సీ అభ్యర్థిగా బరిలో ఉన్న పూల రవీందర్ గెలుపు ఇప్పటికే కాయమైందని, ఇక మెజార్టీనే మిగిలి ఉందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా ఉద్యమకారుల ఫోరం కన్వీనర్ డాక్టర్ కేవీ కృష్ణారావు, బీసీ సంఘాల ఐక్యవేదిక కన్వీనర్ పేళ్లూరి విజయ్ కుమార్, ఖమ్మం జిల్లా సంచారజాతుల సంఘం కన్వీనర్ వల్లె సోమరాజు, బీసీ సంక్షేమ సంఘం ఖమ్మం జిల్లా ఉపాధ్యక్షులు మోత్కూరి వెంకటేశ్వరచారి, పసుపులేటి నాసరయ్య, బీసీ సంక్షేమ సంఘం స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ కుల్కచర్ల శ్రీనివాస్, బీసీ విద్యార్థి సంఘం జాతీయ అధ్యక్షులు విక్రమ్ గౌడ్, బీసీ సంక్షేమ సంఘం కొత్తగూడెం అధ్యక్షులు అంకిరెడ్డి ప్రసాద్, బీసీ కులాల ఐక్యవేదిక బాధ్యులు పద్మాచారి నరేందర్, బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధువరులను ఆశీర్వాదించిన ఎమ్మెల్యే దొంతి



**అక్షర వేదం/చెన్నారావుపేట ఫిబ్రవరి 22:** ఝల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ కార్యకర్త బోడ తిరుపతి-పద్మ దంపతుల కుమారుడి వివాహ కార్యక్రమంలో పాల్గొన్ని నూతన జంటను ఆశీర్వాదించిన నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి వారితో పాటు చెన్నారావుపేట మండల మాజీ ఎంపీపీ కేతిడి వీరారెడ్డి, కాంగ్రెస్ గ్రామ పార్టీ అధ్యక్షులు బాలు, నాయకులు రామచంద్రు నాయక్, జరుపుల ప్రవీణ్,బిట్ల శ్రీనివాస్,యాకుబ్ పాషా, వీరాస్వామి,బోడ కిషన్, జరుపుల బిక్షం, రజినీకార్ రెడ్డి, మహేందర్,మెండె విజేందర్, రంజిత్ కూమార్,విజయ్ మరియు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామస్తులకు సమాచారం లేకుండా కేవలం తెలిసిన వాళ్లతో ఉపాధి హామీ పనులు ప్రారంభించిన ఫీల్డ్ అసిస్టెంట్



**అక్షర వేదం/చెన్నారావుపేట ఫిబ్రవరి 22:** వరంగల్ జిల్లా,చెన్నారావుపేట మండలం,ఉప్పరపల్లి గ్రామంలో గ్రామస్తులకు సమాచారం లేకుండా కేవలం తెలిసిన వాళ్లతో ఉపాధి హామీ పనులు ఫీల్డ్ అసిస్టెంట్ గుగులోతు రమేష్ ప్రారంభించాడని భూమిలేని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కేవలం ఫీల్డ్ అసిస్టెంట్ గుగులోతు రమేష్ కు అనుకూలంగా పనిచేసే వ్యక్తులకు మాత్రమే సమాచారాన్ని అందించి ఉపాధి హామీ పనులు ప్రారంభించాడని, మరి భూమిలేని రైతులు వారి జీవనం గడిచేది ఎలా అని గ్రామస్తులు ప్రశ్నించారు.

## శివరాత్రి ఉత్సవాలకు ముస్తాబవుతున్న మల్లన్న జాతర



**అక్షర వేదం/నెక్కొండ, ఫిబ్రవరి 22:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల పరిధిలోని పనికర -చంద్రుగొండ శివారు గుట్టలోని శివరాత్రి ఉత్సవాలకు ముస్తాబైన శ్రీ రేణుక ఎల్లమ్మ కొమరవెల్లి మల్లికార్జున దేవాలయం పనికర గ్రామ శివారు లోని చంద్రుగొండ క్రాస్ రోడ్ వద్ద వెలసిన దివ్య క్షేత్రం శ్రీ రేణుక ఎల్లమ్మ మల్లికార్జున స్వామి ఆలయ ప్రాంగణంలో ఆదివారం రోజున మల్లికార్జున స్వామి పట్నం వేయబడుతుందని, శివరాత్రి వరకు జాతర నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ తెలిపారు.కావున భక్తులందరూ వచ్చి ఆదివారం ఉదయం ఎనిమిది గంటలకు పట్నం వేయవలసిన వారు ఆలయ సిబ్బందిని సంప్రదించగలరు.అదేవిధంగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారి దివ్య ఆశీస్సులు పొందగలరని మనవి.

## 2025 - 26 సం,గురుకుల పాఠశాలలో ఐదవ తరగతి ప్రవేశ పరీక్షలు

**అక్షర వేదం/నెక్కొండ ఫిబ్రవరి 22:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రంలోని తెలంగాణ రాష్ట్ర గురుకుల పాఠశాల (టి,జి,ఆర్,ఈ ఎల్,ఎస్ ) ఐదవ తరగతికి ప్రవేశం కొరకై 2025 – 2026 విద్యా సంవత్సరానికి గాను ఉమ్మడి ప్రవేశ పరీక్షను 23/2/ 25న నిర్వహించడం జరుగుతుందని ప్రిన్సిపల్ వి, మమత తెలియజేశారు. విద్యార్థులు ఉదయం 10 గంటల లోపే పాఠశాలలో పరీక్ష కేంద్రంకు హాజరు కాగలరు సమయ పాలన పాటించగలరని, విద్యార్థి హాల్ టికెట్, ఆధార కార్డు రెండు బాల్ పెన్స్ తో హాజరు కాగలరని ఒక ప్రకటనలో తెలిపారు.



# యువత రాజకీయాల్లోకి రావాలి యువతకు ప్రాధాన్యతను ఇవ్వాలి

- స్థానిక సంస్థల ఎన్నికల్లో అవకాశం ఇవ్వాలి
- సోషల్ మీడియాలో యువజన కాంగ్రెస్ నాయకులు యాక్టివ్ కావాలి
- ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి వివరించండి: కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు యుగేందర్ రెడ్డి
- త్వరలో గ్రామ గ్రామాన యువజన కాంగ్రెస్ కమిటీలు
- రామచంద్రు నాయక్ పై అసత్య ఆరోపణలు మానుకోండి
- స్థానిక ఎన్నికల్లో యువజన కాంగ్రెస్ నాయకులు ప్రత్యేక పాత్ర పోషించాలి
- డోర్నకల్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు శాగంటి సందీప్



**అక్షర వేదం/మరిపెడ ఫిబ్రవరి 22:** హైదరాబాదులో గత కొన్ని రోజుల క్రితం యువజన కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు జక్కిడి శివశరణ్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన సోనియమ్మ కుటీరం యువ క్రాంతి బునియాది శిక్షణ తరగతులను ముగించుకొని సొంత నియోజకవర్గానికి వచ్చిన డోర్నకల్ యువజన కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు శాగంటి సందీప్ ని నియోజకవర్గ వివిధ మండల అధ్యక్షులు ఘనంగా శాలువాతో సత్కరించి ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ జిల్లా నాయకుడు వంటికొమ్ము యుగేందర్ రెడ్డి పాల్గొన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అనేక సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలని వంటి కొమ్ము యుగంధర్ రెడ్డి యువజన కాంగ్రెస్ నాయకులకు సూచించారు. అంతేకాకుండా యువత తలుచుకుంటే కానిది ఏం లేదని చెప్పుకొచ్చారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ డోర్నకల్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు శాగంటి సందీప్ మాట్లాడుతూ వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో యువకులకు ప్రాధాన్యత ఇవ్వాలని పార్టీని కోరారు, నియోజకవర్గ స్థాయిలో యువజన కాంగ్రెస్ నాయకులు సోషల్ మీడియాలో యాక్టివ్ గా ఉండాలని ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ పథకాలను నిత్యం పోస్టులు పెట్టాలని మనవి చేశారు. అంతేకాకుండా ప్రభుత్వ విప్, నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ రామచంద్రు నాయక్ పైన అసత్య ప్రచారాలు చేస్తున్నారని చెప్పుకొచ్చారు, 2010 లో రామచంద్రు నాయక్ అసలు రాజకీయాల్లోనే లేరని గుర్తు చేశారు. రాజకీయాల్లోకి రాకముందు జరిగిన భూమి వివాదానికి ఈరోజు రాజకీయానికి సంబంధం ఏముందో ఒకసారి గమనించాలని కోరారు. రామచంద్రు నాయక్ ఎదుగుదలను ఓర్వలేక కావాలని తన ప్రతిష్టకు భంగం కలిగించే విధంగా అనేక వాట్సాప్ లో పోస్టులు పెడితే భారీ మూల్యం చెల్లించాల్సి వస్తుందని అన్నారు. తన భూమి తన వ్యక్తిగత విషయమని దానిని పార్టీకి, ప్రభుత్వానికి పూయడం సబాబు కాదని అన్నారు. రామచంద్రు నాయక్ ను రాజకీయంగా ఎదురుకోలేకనే వ్యక్తిగతంగా దాడులు చేస్తున్నారని హేదేవా చేశారు. రామచంద్రు నాయక్ ఒక డాక్టర్ గా వైద్యం చేసుకుంటే అనేక లక్షల సంపాదించేవాడని డబ్బుని పక్కనపెట్టి పేద ప్రజలకు సేవ చేయాలనే దృఢ సంకల్పంతోని డోర్నకల్ నియోజకవర్గంలో 10 – 15 సంవత్సరాలు తిరిగి ఎమ్మెల్యే అయితే కొంతమంది ఓర్చుకోలేకనే ఒక గిరిజన నాయకుని పై ఇవన్నీ చేస్తున్నారని గుర్తు చేశారు. వచ్చే స్థానిక ఎన్నికల్లో యువజన కాంగ్రెస్ పార్టీ ముందు వరుసలో ప్రచారంలో పాల్గొని పార్టీ గెలుపుకు పునాదులు వెయ్యాలని మనవి చేశారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ పార్టీ చిన్నగూడూరు మండల అధ్యక్షుడు దాసరి రాజు ముదిరాజ్, డోర్నకల్ అధ్యక్షులు బట్టుల రాజు, కురవి మండల అధ్యక్షులు దడిగల శరత్, మరిపెడ అధ్యక్షుడు బానోతు నరేష్, వైస్ ప్రెసిడెంట్ సునీల్, సురేష్, ప్రధాన కార్యదర్శి మేఘనాథ్, రమేష్, స్వాతి, సాయి తదితరులు పాల్గొన్నారు.

# ఏఐటీఎంఎస్ జిల్లా అధ్యక్షులు సనప పొమ్మయ్య 50 ఆకుల తునికాకు కట్టకు రూ.6 ఇవ్వాలని డిమాండ్

- ఏఐటీఎంఎస్ జిల్లా అధ్యక్షులు సనప పొమ్మయ్య





**అక్షర వేదం/మహబూబాబాద్ ఫిబ్రవరి 22:** మహబూబాబాద్ జిల్లా దొరన్ననగర్‌లో ఫిబ్రవరి 22న ఏఐకేఎంఎస్ రాష్ట్ర కమిటీ విడుదల చేసిన పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు కామ్రేడ్ సనప పొమ్మయ్య మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తునికాకు సేకరణకు సంబంధించి తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. 2025 సీజన్లో తునికాకు కూలీలకు కనీస మద్దతు ధర రూ.6/గా నిర్ణయించి, ప్రభుత్వమే నేరుగా సేకరణ చేపట్టాలని కోరారు. తునికాకు కూలీలు ఆర్థికంగా ఎదుర్కొంటున్న ఇబ్బందులను ప్రభుత్వం పట్టించుకోకపోవడంతో, వారి జీవన స్థితిగతులు మరింత కష్టంగా మారాయని అన్నారు. **యూనిట్ల టెండర్లు వెంటనే వేయించాలి.** రాష్ట్రంలో 196 తునికాకు సేకరణ యూనిట్లు ఉన్నాయి. అయితే, కొన్ని యూనిట్లు అనేక సంవత్సరాలుగా సరిగా నిర్వహణలో లేకుండా ఉన్నాయని, దీనివల్ల కూలీల ఉపాధి అవకాశాలు తగ్గిపోతున్నాయని ఏఐకేఎంఎస్ నేతలు ఆరోపించారు. కాంట్రాక్టర్ల చేతికి తునికాకు సేకరణను అప్పగించడం వల్ల కూలీలకు రావాల్సిన ప్రయోజనాలు తగ్గిపోతున్నాయని తెలిపారు. అందుకే ప్రభుత్వం తునికాకు యూనిట్లకు సంబంధించిన టెండర్లు వెంటనే వేయించి, సమర్థవంతంగా నిర్వహణ చేపట్టాలని డిమాండ్ చేశారు. **సకాలంలో ప్రూనింగ్ పనులు చేపట్టాలి.** తునికాకు సాగు అభివృద్ధి చెందాలంటే ప్రతి ఏడాది సరైన సమయానికి ప్రూనింగ్ (తరచుగా కొయ్యడం) జరగాల్సిన అవసరం ఉందని రైతు సంఘాల నాయకులు పేర్కొన్నారు. ప్రూనింగ్ ఆలస్యం అవడం వల్ల ఆకుల ఉత్పత్తి తగ్గిపోతోందని, దీంతో తునికాకు పరిశ్రమ దెబ్బతింటోందని తెలిపారు. ప్రభుత్వం సకాలంలో ప్రూనింగ్ పనులకు నిధులు కేటాయించి, రైతులకు తగిన మార్గదర్శకాలు అందించాలన్నారు. **బోనస్ చెల్లింపుల్లో అవకతవకలుసమగ్ర విచారణ జరపాలి.** తునికాకు కూలీలకు రావాల్సిన బోనస్ చెల్లింపుల్లో అవినీతి జరిగినట్లు ఆరోపణలు వస్తున్నాయి. కొన్నేళ్ళుగా పెండింగ్‌లో ఉన్న బోనస్ నిధులను కూలీలకు ముందుగా చెల్లించాలని, మధ్యవర్తుల అక్రమాలను తక్షణమే విచారించి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఏఐకేఎంఎస్ డిమాండ్ చేసింది. కూలీల హక్కులను హరిస్తున్న నెట్వర్క్‌ను ప్రభుత్వం అణిచివేయాలని, బాధ్యులను శిక్షించాలని కోరారు. **ప్రాణ నష్టం జరిగితే 25 లక్షల ఎక్స్గ్రేషియా చెల్లించాలి.** తునికాకు సేకరణ సమయంలో కూలీలు అనేక రకాల ప్రమాదాలకు గురవుతున్నారు. కొందరు ప్రాణాలు కోల్పోతుంటే, మరికొందరు తీవ్రంగా గాయపడుతున్నారు. ఇలాంటి ఘటనలలో బాధిత కుటుంబాలను ఆదుకునేందుకు ప్రభుత్వం తక్షణమే 25 లక్షల రూపాయల ఎక్స్గ్రేషియా ప్రకటించాలని ఏఐకేఎంఎస్ డిమాండ్ చేసింది. అలాగే, ప్రమాదాల నివారణకు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, తునికాకు కూలీలకు వృద్ధాప్య పింఛను, వైద్య బీమా వంటి ప్రయోజనాలు కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ(ఎంఎల్) న్యూ డెమోక్రసీ నాయకులు కామ్రేడ్ సిద్దబోన జీవన్, దొంతోజు ఉపేందర్, సెర్పోదిన్, బి. రాంసింగ్, బి. వెంకటేశ్వర్లు, కోటక్క, లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి జాతీయ ఉపాధ్యక్షురాలు డీకే అరుణ పరామర్శ

- రాణి రుద్రమ,గోగుల రాణా ప్రతాప్ రెడ్డిలకి ఓదార్పు

**అక్షర వేదం/ఫిబ్రవరి 22 (నర్సంపేట):** నర్సంపేట పట్టణ కేంద్రంలోని రాణి రుద్రమ రెడ్డి బిజెపి పార్టీ అధికార ప్రతినిధి, గోగుల రాణా ప్రతాప్ రెడ్డి వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి లని పరామర్శించిన బిజెపి జాతీయ ఉపాధ్యక్షురాలు మహబూబ్ నగర్ పార్లమెంట్ సభ్యులు డీకే అరుణ.రాష్ట్ర అధికార ప్రతినిధి రాణి రుద్రమ రెడ్డి వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డా.గోగుల రాణా ప్రతాప్ రెడ్డి మాతృమూర్తి న గోగుల జయశ్రీ ఇటివల మృతి చెందిన విషయం తెలుసుకొని నర్సంపేటలోని వారి స్వగృహానికి వెళ్లి జయశ్రీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన బిజెపి జాతీయ ఉపాధ్యక్షురాలు మహబూబ్ నగర్ పార్లమెంట్ సభ్యులు డీకే అరుణ వరంగల్ జిల్లా అధ్యక్షులు గంటా రవికుమార్,వరంగల్ ఖమ్మం నల్గొండ ఎమ్మెల్సీ అభ్యర్థి పులి సరోతం రెడ్డి,రాష్ట్ర ఎస్సీ మోర్చా అధ్యక్షులు కొండేటి శ్రీధర్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కుసుమ సతీష్, పెసరు విజయచందర్ రెడ్డి,కాంటెస్టెడ్ అభ్యర్థి పుల్లారావు, వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి బాకం హరి శంకర్,పాల్గొన్నారు.



# "సంపూర్ణ సురక్ష కేంద్రం" అధ్వర్యంలో నామాలపాడులో మెగా హెల్త్ క్యాంపు





**అక్షర వేదం/బయ్యారం ఫిబ్రవరి.22:** శనివారం బయ్యారం మండలం గంధంపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని, కొత్తపేట సబ్ సెంటర్ పరిధిలోని నామాలపాడు, సమ్మక్క సారక్క టెంపుల్ పరిధిలో "సంపూర్ణ సురక్ష కేంద్రం" ఆధ్వర్యంలో మెగా హెల్త్ క్యాంపు నిర్వహించారు.ప్రోగ్రామ్ అధికారి డాక్టర్ విజయకుమార్ మాట్లాడుతూ, ఈ మెగా హెల్త్ క్యాంపు దాదాపు 284 మందిని ఓపి ద్వారా పాల్గొన్నారని , ఇందులో అందరికీ జనరల్ చెకప్ తో పాటు బీపీ షుగర్, చెవి ముక్కు గొంతు, స్త్రీ వైద్య నిపుణులచే స్త్రీలను కూడా పరీక్షలు చేశామన్నారు., అదేవిధంగా శ్రీ సత్య లైన్స్ ఐ హాస్పిటల్స్ సహాయ సహకారంతో ఉచిత కంటి పరీక్షలు చేయడం జరిగిందని రెండు వారాల నుంచి దగ్గు ఉన్న వాళ్ళందరికీ, క్షయ వ్యాధికి సంబంధించిన తెమడ పరీక్ష తీసుకున్నామన్నారు. హెచ్ఐవి ఎయిడ్స్ పై అవగాహన కల్పించామన్నారు.ఈ కార్యక్రమంలో ప్రోగ్రామ్ అధికారి డాక్టర్ శ్రవణ్ కుమార్ కుమార్,స్త్రీ వైద్య నిపుణులు డాక్టర్ కీర్తి, డాక్టర్ ఉస్మాన్, డాక్టర్ సాగర్, డాక్టర్ వరుణ్, డాక్టర్ శివ, డాక్టర్ పృథ్వీ, హెల్త్ ఎడ్యుకేటర్స్ కెవి రాజు,పురుషోత్తం సబ్ యూనిట్ ఆఫీసర్ రామకృష్ణ, ఎన్ టి ఈ పి కోఆర్డినేటర్ నీలిమ శ్వేత, అశోక్,,సంపూర్ణ సురక్ష కేంద్ర మేనేజర్ రమేష్, కౌన్సిలర్ రమేష్ ఎస్టీ రమేష్, నూతన్, ఫార్మసిస్ట్ ప్రసాద్ సూపర్వైజర్ కృష్ణ చైతన్య,, దిశ సారయ్య, తదితరులు పాల్గొన్నారు